


సూర్య www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

శనివారం 01-11-2025 పేజీలు: 17


# షాడో ఎమ్మెల్యేల బరితెగింపు

## చంద్రబాబు సర్కార్‌కు విశాఖలో చెడ్డపేరు



2వ పేజీలో

- నియోజకవర్గాలలో షాడో ఎమ్మెల్యేల హవా..
- కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్న షాడో ఎమ్మెల్యేలు
- భయం లేకుండ ఐఏఎస్,ఐపీఎస్ ల సైతం బెదిరింపులు..!
- లక్షల్లో ఎమ్మెల్యే లెటర్లు అమ్ముకొని పోస్టింగ్ నేరుగా సిఫార్స్
- నచ్చని అధికారులకు బెదిరింపులు..బదిలీ వేటు లు
- లక్షల్లో అక్రమ సంపాదన
- అన్ని విషయాలలో తలదూరుస్తున్న షాడో ఎమ్మెల్యేలు
- చిన్న శాఖ నుండి పెద్ద శాఖ వరకు షాడోల అరాచకం
- పేదవాడికి అందని న్యాయం
- షాడో ఎమ్మెల్యే చెప్పే వరకు దక్కని న్యాయం
- కూటమి పెద్దలు దృష్టి సారించకపోతే ప్రజల్లో పెరగనున్న వ్యతిరేకత



## ఎటువంటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలి



- విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి
- బీచ్ రోడ్ లో పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ
- అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం

3వ పేజీలో






## లెక్చరర్ వేధింపులతో విద్యార్థి ఆత్మహత్య..!



- కొద్దిరోజులుగా విద్యార్థిని వేధిస్తున్న లెక్చరర్..!
- లెక్చరర్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి సాయి తేజ
- కాలేజీ వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన
- కేసు నమోదు చేసిన ఎంవిపి పోలీసులు
- విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్


2 లో




# షాడో ఎమ్మెల్యేల బరితెగింపు..!!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

విశాఖలో ఆ రెండు నియోజకవర్గాలు చాలా కీలకమైనవి.అక్కడ ఓటర్లకు మెజార్టీ ఓట్లతో ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకు ప్రజలు అవకాశం కల్పించారు. అభిమానమో.. సదరు అభ్యర్థిపై సానుభూతో.. వైసిపి పాలనపై వ్యతిరేకతనో.. కారణం ఏదైనా కావచ్చు. ఓటర్లు మాత్రం వారిద్దరిని ఎమ్మెల్యేలుగా ఆశీర్వదించారు. వారి ఇరువురు ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు. కానీ.. ఆ నియోజకవర్గాలలో ఆ ఎమ్మెల్యేల పేరు చెప్పుకొని షాడో ఎమ్మెల్యేలు రాజ్యమేలుతున్నారు. ఆ ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసిన షాడో ఎమ్మెల్యేలు తమ పనిని ప్రారంభించారు. షాడోను చూస్తే.. వామ్మో అంటూ పలువురు భయపడుతున్నారు. ఎంతసేపూ ఆదాయంపై దృష్టి..దందాలన్నీ ఆ షాడో ఎమ్మెల్యేలకు తెలియాల్సిందే.. అధికారులకు హుకుం జారీ చేస్తూ తమ పనులు కానిస్తున్నారు. అటు షాడో.. ఇటు వర్గపోరు ఆ నియోజకవర్గాలలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఓ వైపు షాడో ఎమ్మెల్యేల జోరు కొనసాగుతుంటే.. మరోవైపు వర్గపోరు జోరుగా సాగుతోంది. ఆ నియోజకవర్గాలలో సదరు అభ్యర్థులు ఎన్నికలకు ముందు నుంచి షాడోలకు పెద్దపీట వేశారు. పైసా నుండి మొదలుకుని ప్రతీది వారి కనుసన్నల్లోనే నడిచింది. లెక్కలన్నీ వారికే తెలుసు.ఎన్నికలకు ముందే కాదు..ఎమ్మెల్యే అయిన తరువాత కూడా షాడోలనే అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. ఎన్నికలకు ముందు ఖర్చులు చూసుకున్న వారు.. ఆ తరువాత ఆదాయంపై దృష్టి సారించినట్లుగా సమాచారం. అందుకే ఈ నియోజకవర్గాలలో పలు విషయాల్లో వారు ఇప్పటికే తలదూర్చినట్లు వినికిడి. అందుకే సమయాన్ని వృథా చేయకుండా మొదటి నుంచే ఆదాయ మార్గాలను వెతుకుతూ కూడబెట్టడానికి శ్రమిస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గాలలో అధికారుల బదిలీలు.. అభివృద్ధి పనులు.. ప్రైవేటు దందాలు.. అక్రమ దందాలను సైతం ఆదాయా మార్గాలుగా మలుచుకు నేందుకు సిద్ధమైనట్లు ప్రచారం నడుస్తోంది.



**అధికారులకు హుకుం జారీ..**

నగరం ఈ చివర.. నగరం ఆ చివర నియోజకవర్గాలలో అధికారులు తమతమ పరిధిలో సాగుతున్న ప్రతీ విషయాన్ని తమకు తెలపాలని షాడో ఎమ్మెల్యేలు హ్నెకూం జారీ చేసినట్లు సమాచారం. దందా సక్రమమైనా.. అక్రమమైనా తమకు తెల్సియాల్సిందేనని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. రియల్.. ఇసుక.. మట్టి.. బొగ్గు దందా.. ఏదానై సరే తమను కలిశాకే కొనసాగాలని చెబుతున్నట్లు సమాచారం. లేదంటే వాటిని అడ్డుకోవాల్సిందేనని.. అభివృద్ది పనులు ఎవరు చేసినా.. తమ పర్సేంటేజీనీ ముట్టజెప్పాల్సిందే అంటూ ఇంజినీర్లకు షాడోలు హుకూం జారీ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**తమ మాట వినని వారిపై బదిలీ వేటు అంటూ హెచ్చరికలు ..**

**షాడో ఎమ్మెల్యే సామాజిక వర్గాలకు పోస్టింగ్ లపై పెద్ద పీట..!**

పోలీసు, రెవెన్యూ, మండల పరిషత్ తో పాటు వివిధ శాఖల అధికారులకు సైతం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. ఎవరైనా కాదంటే బదిలీ కాగితం అందుకు ంటారంటూ హెచ్చరికలు జారీ చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎవరినీ నేరుగా అడగకుండా.. ఆదాయానికి అధికారులనే మెట్లుగా ఎంచుకున్నట్లు చర్చ సాగుతోంది. షాడో చెబితే ఎమ్మెల్యే చెప్పినట్లుగానే అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే.. నిజంగానే షాడో వ్యవహారాలన్నీ ఎమ్మెల్యే దృష్టిలో ఉన్నాయా..? లేదా..? అనేది అంతుచిక్కని ప్రశ్నే. షాడోను కొనసాగిస్తూ ఆరోపణలకు బలాన్ని చేకూర్చుతారా..? వారిని పక్కన పెట్టి నిజాయితీని నిరూపించుకుంటారా..? అనేది సదరు ఎమ్మెల్యేపైనే ఆధారపడి ఉన్నది.

**అక్రమ దందా..**

అక్రమ దందా విషయంలో షాడోలు తన ప్రతాపాన్ని చూపినట్లు తెలుస్తోంది. అక్రమ దందాలో తమ వాటా విషయాన్ని అధికారులతో నేరుగా చర్చిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే.. ఆ దందా అధికారులకు తెలిసి జరుగుతున్నా.. ఉన్నతాధికారి వద్ద తమదేమీ నడవని కారణంగా సదరు అధికారులను కాకుండా చిరుద్యోగులు బలవుతున్నారు. గతంలో లేని ఆంక్షలు ఇప్పుడు పుట్టుకొస్తుండడంతో పలువురు అధికారులు తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తోంది.

**నియోజకవర్గాలలో లక్షల్లో సంపాదన..!**

ప్రతి నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే ల పక్కన ఉండే అనధికార పీఏ లే షాడో ఎమ్మెల్యే గా అవతారం ఎత్తుతున్నారు. పోస్టింగ్ల కోసం లక్షల్లో ఈ షాడో ఎమ్మెల్యేలు లంచాలు పుచ్చుకుంటున్నారు.నగరం ఈ చివర.. నగరం ఆ చివర నియోజకవర్గాలలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు లంచాలతో షాడో ఎమ్మెల్యే వద్ద క్యూ కడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.పెద్దవాళ్ళ భూముల క్రమబద్ధీకరణకు తాసిల్దార్లు షాడో ఎమ్మెల్యే అనుమతి అడుగుతున్నట్లు సమాచారం.చంద్రబాబు సర్కారు ప్రతిష్ట కు భంగం కలిగిస్తున్న షాడో ఎమ్మెల్యేల వల్ల చెడ్డ పేరు వస్తుంది.ఏడాదిన్నర లో భారీగా సంపాదన చేసినట్లు తెలుస్తుంది.షాడో ఎమ్మెల్యే సామాజిక వర్గం అయితే చాలు పోలీసు,రెవెన్యూ,జివిఎంసి,వైద్య ఒకటి కాదు అన్ని శాఖ ల్లో వారే ఉంటున్నారు. ఈ షాడో ఎమ్మెల్యేల వల్ల పేదవాడికి న్యాయం దక్కడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే అనేక ఇంటెలిజెన్స్ నివేదికలు వెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కూటమి పెద్దల పై ప్రజలు గురి గా ఉన్నట్లు తెలుస్తోంది.

# లెక్చరర్ వేధింపులతో విద్యార్థి ఆత్మహత్య..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

నగరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో గురు శిష్యుల మధ్య ఏర్పడిన బంధం అనుమానాలకు తావిచ్చే విధంగా ఉంది..? వారు చనువుగా ఉండడం అలాగే వారి మధ్య వాట్సఅప్ మెసేజ్లు చూస్తుంటే మరింత చనువుగా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఆచనువుతోనే గురువు వేధింపుల వలన ఆ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఆ విద్యార్థి తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎంవిపి సెక్టార్-4 లో నివాసం ఉంటున్న విద్యార్థి సాయి తేజ నగరంలో ఎంవిపి కాలనీలో గల సమత కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.కాలేజీలో మంచి విద్యార్థిగా అతని పేరు ఉంది. అతను తండ్రి వాచ్మెన్ గా పని చేస్తున్నాడు.కుటుంబం ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటుంది.ఎలాగైనా తన బాగా చదివి మంచి ఉద్యోగం సంపాదించి కుటుంబానికి అండగా ఉండాలని సాయి తేజ ఎప్పుడు ఆలోచించేవాడు.ఈ క్రమంలో కాలేజీలో ఒక ఈ క్రమంలో కాలేజీలో ఒక మహిళ లెక్చరర్ తనకు పరిచయం అయింది. చదువులోని రాణించడమే కాదు బిహేవియర్ లో కూడా సాయి తేజ అందరి దృష్టిని ఆకర్షించాడు.అతని వ్యక్తిత్వాన్ని చూసి ఆ మహిళా లెక్చరర్ కూడా అతను అంటే అభిమానం చూపించింది.వీరి మధ్య పరిచయం పెరిగింది. అర్ధరాత్రి వరకు కూడా వాట్సాప్ మెసేజ్లు చేసుకున్నంత వరకు ఆ పరిచయం వెళ్ళింది.అయితే ఆ మహిళ లెక్చరర్ వేరే కోణంలో ఆ విద్యార్థిని చూడటం ప్రారంభించినట్లు కొందరు చెబుతున్నారు.కానీ విద్యార్థి సాయి తేజ మాత్రం తాను ఎంతవరకు ఉండాలో అంతవరకు ఆ లెక్చరర్ తో ఉంటూ వస్తుండేవాడు.కొన్ని విషయాలలో సాయితేజకు ఆ మహిళలెక్చరర్ సహాయం చేసేది.సాయి తేజ అందుకు కృతజ్ఞత కూడా చెప్పేవాడు.చేసిన సాయానికి సాధ్యం ఎప్పుడు తాను చెప్పినట్లు వినాలని ఆ లెక్చరర్ భావించేది.అందుకు సాయి తేజ ఒప్పుకునేవాడు కాదు.మన మధ్య గురుశిష్యుల అనుబంధం మాత్రమే ఉండాలని అతను భావించేవాడు.అయితే వారి మధ్య ఉన్న బంధం పై కాలేజీలో కూడా గుసగుసలు వినిపించాయి.వీరిద్దరి మధ్య ఏదో బంధం ఉందని ప్రచారం జరిగింది. అది అవాస్తవమని ఇద్దరు కూడా ఎక్కడా చెప్పలేదు.వారి మధ్య చనువు కూడా ఎక్కువ ఉండటంతో తాము అనుకున్నది నిజమేమని చాలామంది విద్యార్థులు కూడా నమ్మసాగారు.అయితే ఇటీవల కొద్ది రోజుల నుంచి లెక్చరర్ విద్యార్థి సాయి తేజకు తరచుగా మెసేజ్లు చేస్తూ ఉండేది. దానికి సాయి తేజ్ కూడా రిప్లై ఇస్తూ ఉండేవాడు.వారి మధ్య ఏమైందో ఏమో తెలియదు కానీ శుక్రవారం ఉదయం విద్యార్థి సాయి తేజ తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.తమ కుమారుడు ఎందుకు ఇలా చేస్తే అనేది వారికి అర్థం కాలేదు. అయితే మహిళలు లెక్చరర్ సాయి తేజ మధ్య ఉన్న చనువు కోసం విద్యార్థులు ఇప్పటికే పలు రకాలుగా మాట్లాడుకో సాగారు.ఆ లెక్చరర్ వేధింపుల కారణంగానే విద్యార్థి సాయి తేజ ఆత్మహత్య చేసుకుని ఉంటాడని ఆరోపిస్తున్నారు.కథ కొద్ది రోజుల నుంచి తరచుగా ఫోన్లు చేస్తూ మెసేజ్లు చేస్తూ వేధింపులకు గురి చేయడంతో అది తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుని ఉంటాడని అతని స్నేహితులు కూడా చెబుతున్నారు.కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్ కు తరలించారు.



**కాలేజీ వద్ద ఆందోళన..**

ఎంవిపి కాలనీలో గల సమత కాలేజీ వద్ద భారీగా విద్యార్థి సంఘాలు, విద్యార్థులు చేరుకొని ఆందోళన చేపట్టారు. మహిళా లెక్చరర్ వలన విద్యార్థి సాయి తేజ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. అటు ఫోన్లోనూ మాట్లాడుతూ అలాగే వాట్సఅప్ మెసేజ్లు చేస్తూ కొద్దిరోజులుగా అతనిని మహిళ లెక్చరర్ వేధిస్తూ ఉండటం వల్ల అది తట్టుకోలేక సాయి తేజ ఆత్మహత్య చేసుకున్నాడని దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి సత్వరమే చర్యలు తీసుకోవాలని, అలాగే విద్యార్థి సాయి తేజ కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.

# ఎటువంటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలి

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఎటువంటి త్యాగానికైనా పోలీసులు సిద్ధంగా ఉండాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. మన దేశం కోసం, మన రాష్ట్రం కోసం, మన నగర భద్రత కోసం దేనికైనా రెడీగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో బీచ్ రోడ్ లో పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ "కొవ్వొత్తుల ర్యాలీ" ని నిర్వహించారు. బీచ్ రోడ్ నందు పాండురంగాపురం నుండి పోలీసు మెస్ వద్ద ఉన్న అమరవీరుల స్మృతి స్థూపం వరకూ నిర్వహించిన ఈ కొవ్వొత్తుల ర్యాలీ లో పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్మృతి స్థూపం వద్ద సిపి మాట్లాడుతూ నేడు సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టినరోజు, జాతీయ సమైక్యతా దినోత్సవం అదే విధంగా పోలీసు అమర వీరుల వారోత్సవాలు ముగింపు దినోత్సవమన్నారు. ప్రతీ సంవత్సరం దేశావ్యాప్తముగా పోలీసులు, పారా మిలిటరీ వారు దేశం కోసం ప్రాణ త్యాగం చేస్తారు, ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21 న అమరవీరుల దినోత్సవం జరుపుకుని, అక్టోబర్ 31 వరకూ వారిని స్మరించు కుంటూ పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వారి ప్రాణ త్యాగల వలనే మనందరం రాత్రులు హాయిగా నిద్రపోగాలుగుతున్నామని, అటువంటి త్యాగం చేసిన అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం ఎల్లవేళలా అండగా ఉండాలని, వాళ్ళు చేసిన త్యాగం మనకు ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పారు. మన రాష్ట్ర పోలీసుకు, దేశ వ్యాప్త పోలీసులకుఇలాగే మంచి పేరు తీసుకు వస్తారని ఆశిస్తూ, నగర పోలీసు కమిషనర్ గా మీకు ఎళ్లవేళలా అండగా ఉంటానని, మీకూ మీ కుటుంబ సభ్యులకు ఎటువంటి ఇబ్బంది ఉన్నా అండగా ఉంటానని, మీ వెల్ఫేర్ ఎల్లవేళలా తోడుంటానని, మరోసారి పగలు రాత్రి కృషి చేస్తూ విశాఖ నగర పోలీసులందరికి నా అభినందనలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులుతో పాటుగా, ఏ.డి.సి.పి లు, ఏసిపి, సీ.ఐ, ఎస్.ఐ లు, ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్..

- పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి
- రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్న సీపీ

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ వుడా చిల్డ్రన్ ఎరీనా కూడలి నుండి సర్క్యూట్ హౌస్.. పటేల్ జంక్షన్ వరకూ నిర్వహించిన ఐక్యత ర్యాలీ (రన్ ఫర్ యూనిటీ) సీపీ డా. శంఖబ్రత బాగ్చి మరియు పోలీసు అధికారులు సిబ్బంది తో పాల్గొని, అందరిలో ఐక్యత స్ఫూర్తి నింపారు. పటేల్ జంక్షన్ వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి సీపీ డా. శంఖబ్రత బాగ్చి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఈ రోజు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టినరోజు అక్టోబర్ 31 రాష్ట్రీయ ఏక్తాదివాస్ గా మనము ఘనంగా జరుపుకుంటున్నాం. మన దేశంలో ప్రతిచోట ఏక్తాదివాస్ ఐక్యతకు గుర్తుగా జరుపుకుంటున్నాం. మనందరికీ తెలుసు మనకు స్వాతంత్రం వచ్చినప్పుడు చూస్తే మన దేశం ఈ పరిస్థితిలో లేనే లేదు హైదరాబాద్, గోవా, కాశ్మీర్ ఇంకా చాలా ప్రెసిడెన్సిలుగా ఉండేవి, వాటి ఏకీకరణ అప్పుడు చాలా కష్టమైన పనిగా ఉన్నా, అప్పటి మన హెూమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ పగలు రాత్రి కృషిచేసి, కష్టపడి కొన్నిచోట్ల ఐక్యత కోసం తెలియపరచి, మిలటరీ యాక్షన్ ద్వారా అన్ని ప్రెసిడెన్సీలను ఏకం చేశారు. కాబట్టి కులమత భాషలు ఎన్ని ఉన్నా దేశ ఐక్యత కోసం ఆయన తన జీవితం అంకితం చేశారు. ఈ రోజుకి కూడా ప్రపంచంలోని యూనిటీ అండ్ డైవర్సిటీ కు ప్రతీకగా భారతదేశం ఉంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు చూపించిన మార్గం, సందేశం మనందరం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. మన పోలీసు వ్యవస్థ కూడా అంత చక్కగా ఉంది అంటే ఆయన ఇచ్చిన గైడెన్స్ ప్రకారం మనం నడుపుతున్నాం కాబట్టి పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం ఉందని, ఆయన ఈరోజు మన మధ్య లేకపోయినా, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. ఐక్యతకు గుర్తుగా ప్రతీకగా తీసుకొని ఆయనకు అంకితం, ఆయన చూపించిన మార్గానికి అంకితం. మీరందరూ ఇలాగే ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మన దేశం కోసం ఎటువంటి త్యాగం అయినా చేయడానికి సిద్ధంగా ఉంటారని ఆశిస్తూ ఈరోజు మీ అందరికీ రాష్ట్రీయ ఏక్తాదివాస్ అభినందనలు శుభాకాంక్షలు, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మన విశాఖ సిటీ పోలీస్ కూడా మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నాను అని తెలిపారు. అనంతరం నగర సిపి డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారు , నగర పోలీసు అధికారులు, సిబ్బందితో దేశ ఐక్యతకు, అంతర్గత భద్రతకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు.



# భాగస్వామి సదస్సు పనులను పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, అక్టోబర్ 31, మేజర్ న్యూస్:** విశాఖ వేదికగా జరుగనున్న సి.ఐ.ఐ భాగస్వామి సదస్సు కొరకు చేపడుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నవంబర్ నెలలో జరిగే పార్ట్నర్షిప్ సమ్మిట్ కొరకు చేపడుతున్న నగర సుందరీకరణ పనులను జీవీఎంసీ అధికారులు, ఏపీఐసీసీ , ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ప్రతినిధులతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్లో పార్ట్నర్షిప్ సమ్మిట్ కు వచ్చే అతిథులు, ప్రతినిధులకు ఏర్పాటు చేస్తున్న వాహనాల పార్కింగ్, విఐపి రూముల వద్ద తాగునీరు, టాయిలెట్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న దానిపైన, టాయిలెట్లకు చేపట్టవలసిన పరిశుభ్రత చర్యలు , అందుకు కావలసిన నీరు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న దానిపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎయిర్పోర్ట్ నుండి తాటి చెట్లపాలెం, మద్దిలపాలెం, వాల్తేరు, బీచ్ రోడ్డు, నోవోటల్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్న సుందరీకరణ పనులను అధికారులతో కలిసి జాయింట్ పరిశీలన చేశారు. ఎయిర్పోర్ట్ వద్ద ఉన్న సెంటర్ మీడియన్, సర్వీస్ రోడ్డు లో ఉన్న ఖాళీలలో నూతన మొక్కలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. కర్బ్ వాల్ పెయింటింగ్, వాల్ పెయింటింగ్, సెంటర్ మీడియన్ లలో పెయిం టింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నోవోటల్ వద్ద అభివృద్ధి చేస్తున్న పార్కును పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం ఈ పరిశీలనలో భాగంగా హెూటల్ సీ పెరల్ వద్ద ఉన్న ఒక న్యూడిల్స్ షాపు వద్ద వ్యర్థాలు అస్తవ్యస్తంగా అపరిశుభ్రతతో కూడి ఉన్నం దున గమనించిన కమిషనర్ ఆయా దుకాణదారుడికి 5 వేల రూపాయలను అపరాధ రుసుమును విధించాలని, అపరాధ రుసుము చెల్లించిన అనంతరం ఇకపై ఎక్కుపై కూడా పరిశుభ్రత పాటించనట్లయితే అక్కడ నుంచి తొలగించాలని ప్రణాళిక అధికారులకు, జోన్ల కమిషనర్ మల్లయ్య నాయుడును, సహాయక వైద్యాధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు.

## ఆరిలోవ పోలీస్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిట్"

### – ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి, సీఐ మల్లేశ్వరరావు



**ఆరిలోవ, అక్టోబర్ 31, మేజర్న్యూస్:** ఆరిలోవ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం "రేన్ ఫర్ యూనిట్" రాష్ట్రీయ ఏక్తా దివాస్ 2025 జాతీయ ఐక్యత దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆరిలోవ పోలీస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం నిర్వహించారు. జోడిగుడ్లపాలెం బీచ్ నుండి ప్రధాని జంక్షన్ వరకు పోలీసులు రన్ ఫర్ యూనిట్ అనే థీమ్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన సేవ స్మృతి తో దేశ ఐక్యతకు నాంది పలుకుతూ ఈరోజు విద్యార్థులే రేపటి దేశ పౌరులని నేటి యువత దేశానికి వెన్న ముకని కొనియాడారు. ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు, శాంతి భద్రతల ఎస్ఐలు వై. కృష్ణ, సి. హెచ్. రాందాస్, పి డి బి శంకర్ యాదవ్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## అపోలో వైద్యులకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం



**ఆరిలోవ, అక్టోబర్ 31, మేజర్న్యూస్:** విశాఖపట్నం హెల్త్ సిటీ లో గల అపోలో హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ క్యాథ్ ల్యాబ్ డైరెక్టర్ డాక్టర్. డి కె బారువ, సీనియర్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్. ఎన్ కె పాణిగ్రాహి ఇటీవల ముగిసిన ట్రాన్స్కాథెటర్ కార్డియోవాస్కులర్ థెరప్యూటిక్స్ 2025లో అంతర్జాతీయ అధ్యాపకులుగా ఆహ్వానించారు. వృద్ధ రోగులను చేర్చడం వల్ల కాల్షియం నిక్షేపాలతో కూడిన సంక్లిష్ట కరోనరీ ఆర్టరీ వ్యాధి రోజువారీ ఆచరణలో పెరుగుతోంది. సంక్లిష్ట కరోనరీ ఆర్టరీ వ్యాధి చికిత్సలో అపారమైన అనుభవం ఉన్న డాక్టర్. డి కె బారువ ఈ రంగంలో మార్గదర్శక రచనలు మరియు ప్రచురణలతో, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ యొక్క ఈ గ్లోబల్ ఫోరమ్లో "అల్ట్రా-హై-ప్రెజర్ బెలూన్ చికిత్సలో యుటిలిటీ ఆఫ్ అల్ట్రా-హై-ప్రెజర్ బెలూన్" అనే వారి అనుభవాన్ని, అధ్యయన ఫలితాన్ని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరియు ఈ ప్రాంతంలో డి సి బి లో డాక్టర్. డి కె బారువకు అత్యున్నత అనుభవం ఉందని చెప్పాలి. ఈ సమావేశంలో ఆయన స్పెషల్ ప్యానెలిస్ట్గా వివిధ సంక్లిష్ట కరోనరీ మరియు వాల్యులర్ ఇంటర్వెన్షన్లలో పాల్గొన్నారు. సంక్లిష్ట కరోనరీ ఆర్టరీ వ్యాధికి చర్మాంతర్గత చికిత్సలో తన నైపుణ్యం, అనుభవాలను పంచుకున్నారు. , ఇలాంటి సంక్లిష్టమైన ప్రొసీజర్ కోసం అక్కడ డాక్టర్. ఎన్ కె పాణిగ్రాహి మాట్లాడి అనుభవాలను పంచుకున్నారు.

## గెడ్డ వాగులో పడి గల్లంతైన బాలిక మృతదేహం లభ్యం



**పద్మనాభం, అక్టోబర్ 31, మేజర్న్యూస్:** పద్మనాభం మండలం మద్ది పంచాయతీ పరిధిలో గల తునిపాలం గ్రామంలో గురువారం స్నేహితులతో కలిసి ఆడుకోవడం కోసం అని వెళ్లి, అదుపుతప్పి గెడ్డ వాగులో గల్లంతయిన ధనుశ్రీ(13) మృతదేహం శుక్రవారం ఉదయం శవమై తేలింది. నిండు నూరేళ్లు బ్రతకవలసిన ధనుశ్రీ ఇలా చిన్న వయసులోనే తమను విడిచిపెట్టి తీరని దుఃఖం విడిచిపెట్టిందని అని గ్రామస్తులు విలపిస్తున్నారు. తన బిడ్డకు బంగారు భవిష్యత్తును అందించాలనే తల్లిదండ్రుల కోరిక తీరకముందే ధనుశ్రీ ప్రాణం అనంత లోకాలలో కలిసిపోవడం తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు తీరని దుఃఖం అని గ్రామ ప్రజలంతా బోరున ఏడుస్తున్నారు. గ్రామస్తులందరి అభ్యర్థన మేరకు తునిపాలం గ్రామంలోనే పోస్టుమార్టం నిర్వహించారు. పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావు ఆధ్వర్యంలో శవ పంచనామా కార్యక్రమం నిర్వహించారు. పద్మనాభం మండలం మాజీ టిడిపి అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్, స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి ధనుశ్రీ పార్థివ దేహానికి నివాళులర్పించారు.




# తుఫాను తెచ్చెను గాయం.. మత్స్యకారులకు జరగాలి న్యాయం

**– ప్రతి కుటుంబానికి రేషన్ అందేలా కలెక్టర్ కు వినతి**



**భోగాపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** తుఫాన్ కారణంగా జిల్లాలో తీర ప్రాంత మండలాలైన భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లో నివాసం ఉంటున్న మత్స్యకార కుటుంబాలు వేటకు వెళ్లలేక జీవనోపాధి పూర్తిగా కోల్పోయారు. గతంలో తెల్లరేషన్ కార్డుదారులైన వారికి మాత్రమే ప్రభుత్వం ప్రతి కార్డుకి 50 కేజీలు చొప్పున ఇవ్వడం జరుగేదని. ప్రస్తుతం మత్స సంపద విక్రయించుకుని చిరు వ్యాపారాలు చేసుకునివరికి సైతం ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలో ఏపీ మార్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు, రెండు మండలాలకు చెందిన కూటమి నాయకులతోపాటు, మత్స్యకార నాయకుల్ని నేరుగా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. మత్స్యకారులకు న్యాయం చేసే దిశగా ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు, పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు అకిరి ప్రసాద రావు, మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు,రాష్ట్ర మత్స్యకారి సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, ఎంపీటీసీ మైలపల్లి తాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీ కరణ వ్యతిరేకిస్తూ రెండో రోజు సంతకాల సేకరణ.!



**మెరకముడిదాం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మండలం లో చినబంటుపల్లి,సింగవరం, బొడందరవలస, లెంకపేట గ్రామాల్లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండో కూడా సంతకాలు సేకరణను ఉదృతం చేశారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైసీపీ శ్రేణులు రెండో రోజు శుక్రవారం కూడా సంతకాల సేకరణ చేపట్టారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బొత్స. సత్యనారాయణ, మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు ఆదేశాలతో ఈ సంతకాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద విధానాలపై ఎండగట్టారు. పేదలకు వైద్యం అందించాలని సదుద్దేశంతో ఈ మెడికల్ కళాశాలలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్మిస్తే, తెలుగుదేశం ప్రభుత్వం వ్యాపార దృక్పథంతో మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేయడము ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈ సంతకాల సేకరణకు అనూహ్య స్పందన ప్రజల నుండి లభిస్తుందని, వైద్యం ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకోరని, ప్రజలంతా గమనిస్తున్నారని వైసిపి నాయకులు అన్నారు. తక్షణమే మెడికల్ కళాశాలల ప్రైవేట్ పరం చేసే యోచనను విరమించుకోవాలని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు తాడ్డి. వేణుగోపాలరావు, పప్పల కృష్ణమూర్తి, , చిన బంటుపల్లి వైఎస్ఆర్ నాయకులు పల్లి కృష్ణమూర్తి నాయుడు, పల్లి సత్యనారాయణ, లెంక త్రినాధ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారం కాని సమావేశాలెందుకు?

**– టిడిపి, వైసిపి కౌన్సిలర్లు మధ్య వాగ్వివాదం**

**– వాడీవేడిగా కౌన్సిల్ సాధారణ సమావేశం**



**నెల్లిమర్ల, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్కారం కాని సమావేశాలెందుకని పలువురు కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. నగరపంచాయతీ అభివృద్ధి విషయంలో టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. చైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన శుక్రవారం నెల్లిమర్ల నగరపంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం వాడీ వేడిగా సాగింది. సమావేశంలో టిడిపి కౌన్సిలర్ కింతాడ కళావతి మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశానికి సమోసా, టి తాగడానికి వస్తున్నాం తప్ప, వార్డుల్లో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని పరిష్కారానికి నోచుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. టిడిపి కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ మాట్లాడుతూ నగరపంచాయతీ పాలకవర్గానికి ఎన్నిక జరిగినప్పటి నుంచి రెండు పార్టీలోను నగరపంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. దీంతో వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, వైసిపి కౌన్సిలర్లు నల్లి కృష్ణవేణి, తుమ్మ భారతి జోక్యం చేసుకుని వైసిపి హయాంలో నగరపంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదని చెప్పడం అవాస్తమని అభివృద్ధికి సూచికగా రికార్డులే చెబుతాయని బదులిచ్చారు. వైసిపి హయాంలో అప్పటి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు నెల్లిమర్ల, జరజాపుపేటలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు, ఇళ్లు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయలేదా అని ప్రశ్నించారు. నెల్లిమర్ల పట్టణంలో కొత్తగా సామాజిక ఆసుపత్రికి భవన నిర్మాణానికి నిధులు, జరజాపుపేటలో అర్బన్ పిహెచ్ సి నిర్మాణం ఏ పార్టీ హయాంలో జరిగిందన్నారు. అలాగే 20 వార్డుల్లో నిర్మాణం చేపట్టిన సీసీ రహదారులు, డ్రెయినేజీలు కానరావడం లేదా అని సమాధానం ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఒక పేదవానికైనా ఇళ్ల పట్టాగాని ఇళ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు అని ప్రశ్నించారు. దీంతో చైర్ పర్సన్ జోక్యం చేసుకుని సమావేశం ముగిసిందని ప్రకటించారు. మొత్తానికి ఎజెండాలోని అంశాలను పూర్తిగా చర్చించకుండానే సమావేశాన్ని ముగించారు. సమావేశం కమిషనర్ టి జయరాం, వైస్ చైర్మన్ కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## తుఫాన్ లో అందరమూ బాధితులమే..

**– కొందరికే బియ్యం నిత్యవసర వస్తువులు ఇస్తే కుదరదు**

**– చేసేదిలేక బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీని ప్రారంభించకుండానే వెను తిరిగిన ఎమ్మెల్యే మాధవి**



**పూసపాటిరేగ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** తుఫాన్ సమయంలో బాధితులకు అందించే బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమంకు సంబంధించి ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి గ్రామస్తుల సెగ తగిలింది. కూటమి ప్రభుత్వం మత్స్యకారు కుటుంబాలకు బియ్యం పంపిణీతో పాటు నిత్యవసర వస్తువులను అందించేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కోనాడ మత్స్యకార గ్రామంలో సరుకులను బాధిత కుటుంబాలకు అందించేందుకు తాసిల్దార్ ఎన్వి రమణతో కలిసి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆ గ్రామానికి శుక్రవారం సచివాలయం వద్దకు చేరుకున్నారు. తాసిల్దార్ ఎన్వి రమణ గతంలో మత్స్యకార భరోసా పథకం వచ్చిన వేట కార కుటుంబాలకే నిత్యవసర వస్తువులు అందజేయడం జరుగుతుందని చెప్పడంతో గ్రామానికి చెందిన వారంతా అడ్డు తగిలారు.. ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని కార్యక్రమాన్ని ప్రారంభించనీ యకుండా అడ్డుకున్నారు. తుఫాన్ వచ్చింది కొందరికే కాదని, మత్స్కార్ కుటుంబాలతోపాటు మిగిలిన చిరు వ్యాపారులు కూడా ఉన్నామని అందరికీ నిత్యవసర వస్తువులను అందజేస్తేనే కార్యక్రమాన్ని ప్రారంభించాలని, లేకుంటే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు వీలు లేదంటూ ఎమ్మెల్యే నాగ మాధవికి గ్రామస్తుల నిరసనస సెగ తెలిపారు. మస్కార భరోసా వచ్చిన వారికే తుఫాను ఉంటుందా మిగిలిన వారికి తుఫాను వర్తించదా అంటూ కో కోణాలకు సంబంధించి అన్ని జాతులు వారు ఎమ్మెల్యే పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో చేసేది లేక ఎమ్మెల్యే మాధవి కార్యక్రమాన్ని ప్రారంభించకుండానే వెనిదిరిగారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని సచివాలయం నుంచి వాహనానికి సాగనంపేందుకు పోలీసులు నానా హైరానా పడాల్సి వచ్చింది.

# భోగాపురంలో ప్రముఖ ఐటీ సంస్థ చూపు



**– పోలిపల్లి రెవెన్యూ పరిధిలో 324 ఎకరాల భూముల పరిశీలన**

**– టాటా కంపెనీకి ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్న రెవెన్యూ అధికారులు**

**భోగాపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం వేగవంతం కావడంతో ప్రముఖ ఐటీ దిగ్గజాల చూపు భోగాపురం వైపు మళ్ళింది. ఈ మేరకు ప్రభుత్వానికి పలు ప్రతిపాదనలు రాగా ప్రముఖ టాటా ఐటీ కంపెనీ యూనిట్ స్థాపన ఈ ప్రాంతంలో పెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్, ఆర్డీవో దాట్ల కీర్తి, స్థానిక రెవెన్యూ అధికారులు కలిసి పోలిపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న 324 ఎకరాల భూములను టాటా కంపెనీకి చెందిన డిసి టీమ్ బృందంతో కలిసి పరిశీలించారు. అమనాం కూడలి సమీపంలో ఉన్న ఈ భూములు ఐటీ పరిశ్రమ స్థాపనకు అనుకూలంగా ఉన్నాయని కంపెనీ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. నాతవలస టోల్గేట్ సమీపంలోని భూములను కూడా పరిశీలించాలని అధికారులు కోరగా అమనాం కూడలి వద్దనున్న భూములు పరిశ్రమ స్థాపనకు అనుకూలంగా ఉండటంతో పోలిపల్లి భూములు పైనే మొగ్గ చూపారు. తాగునీరు, విద్యుత్తు, అనుకూలమైన నేల, విమానాశ్రయం జాతీయ రహదారి వంటి అన్ని అంశాలను ప్రతిపాదనలోకి తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో భోగాపురం భోగాపురం తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యన్నారాయణ, ఉప తాసిల్దార్ హరి, మండల సర్వేయర్ శివాజీ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు ఉచిత రేషన్

**: పంపిణీ చేసిన ఎమ్మెల్యే లోకం మాధవి**



**భోగాపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ఇటీవల విపత్తు సృష్టించిన తుఫాను కారణంగా జీవనభృతిని కోల్పోయిన మత్స్యకారులకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రారంభించారు. శుక్రవారం భోగాపురం మండలం కొండరాజుపాలెం, ముక్కాం గ్రామాల్లో మత్స్యకారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని ఎవరు అధైర్య పడొద్దని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎస్టిటి మురళి, మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, భోగాపురం క్లస్టర్ ఇంచార్జి పల్లంట్ల జగదీష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** నగరంలోని అయ్యన్నపేట, కామాక్షి నగర్, ఉడా కాలనీ ఫేస్ 4 ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పరిశీలించారు. ఉడా కాలనీలో నిర్మించిన పాఠశాల ప్రహరీ గోడను, అయ్యన్నపేటలోని కాలువలను, కామాక్షి నగర్ లో సిసి రహదారిని పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ నల్లనయ్య అన్న క్యాంటీన్ సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.

# కార్యకర్తల కోసమే డిజిటల్ బుక్..



**– యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య**

**నరసన్నపేట, అక్టోబర్ 31, మేజర్న్యూస్:** సారవకోట మండలం అలుదు జంక్షన్ ప్రైవేటు కళ్యాణమండపం లో చిన్న గుజ్జివాడ – పెద్ద గుజ్జివాడ – అన్నుపురం క్లస్టర్ పరిధి మరియు కిడిమి – జమచక్రం క్లస్టర్ పరిధి రచ్చబండ (కార్యకర్తల తో కృష్ణచైతన్య) కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి నాయకులు , ప్రజలు , విద్యార్థులు స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని తీసుకున్న నిర్ణయాన్ని తిప్పికొట్టాలని అన్నారు . ఇంటింటికి వెళ్లి రేషన్ ఇచ్చే పథకం ఆపేసి ఇంటింటికి మందు ఇచ్చే పథకం ప్రారంభించిన చంద్రబాబు ను వచ్చే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.పార్టీలో కార్యకర్తలకు పెద్ద పేట వేసి రాబోయే మన ప్రభుత్వం లో కార్యకర్తల ద్వారా పాలన చేస్తామని హామీ ఇచ్చారు . గ్రామ కమిటీలు త్వరగతిన పూర్తిచేసి కేంద్ర కార్యాలయం కి పంపించాలని కోరారు . కార్యకర్తలకు కూటమి నాయకుల ద్వారా గాని అధికారులు ద్వారా గాని ఎలాంటి అన్యాయం జరిగిన , ఆక్రమణ జరిగిన డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని సూచించారు , ఈ కార్యక్రమం లో నియోజకవర్గ పరిశీలకులు శ్యాం ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ డి.ఎల్.డి.ఎ చైర్మన్ నక్క తులసి దాస్ జిల్లా కార్యదర్శి యాళ్ళ శ్యామసుందర్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు పల్లి కృష్ణారావు, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు యడ్ల రంగారావు,మండల యూత్ అధ్యక్షులు కొండాల బాబురావు, మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు బాడాన కృష్ణారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొండ శంకర్, మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ఇసై షణ్ముఖ,మండల ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షులు రావాడ శ్రీనివాస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు కాళ్ళ సింహాచలం, మండల వాలంటీర్ సెల్ అధ్యక్షులు మెండ వైకుంఠరావు ,మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్క హాటకేశ్వరావు సర్పంచ్లు తంగి రమణ పొన్నాన మోహన్ , సాగిపల్లి దండాసి, ఎంపిటిసి రెడ్డి పాపయ్య, మండల ఉప అధ్యక్షులు బొంగు కొండయ్య , అప్పన్న , మండల ప్రధాన కార్యదర్శి గద్దిబోయిన గోవింద , ధర్మాన రామక్రిష్ణ ,గెల్లంకి అనిల్,మెండ వెంకటరమణ కత్తిరి మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి పై దర్యాప్తుకు పీఓ ఆదేశం

**– దర్యాప్తు అధికారిగా కురిగాం మెడికల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్**

**– కొత్తూరు" ఆర్ యం పి" నాగేశ్వరరావు పై విచారించండి**

**కొత్తూరు, అక్టోబర్ 31, మేజర్న్యూస్:** కొత్తూరు నాలుగు రోడ్లు జంక్షన్ లో ఆర్ యం పి వైద్యుడు చేసిన వైద్యం వికటించి 55ఏళ్ళు మహిళ మృతిచెంది యాభై రోజులు గడవక ముందేమళ్ళీ ఆయన వైద్యం లో 13 ఏళ్ల గిరిజన బాలిక మృతి చెందిన ఘటన పై సీతంపేట ఐటీడిఎ ప్రాజక్ట్ అధికారి విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా కొత్తూరు మండలం కురిగాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ పెద్దిన ప్రసన్న కుమార్ నియమిస్తూ, తక్షణమే నివేదిక అందజేయాలని ఆదేశించారు. సీతంపేట మండలం డొంబంగివలసగిరిజన గ్రామానికి చెందిన 13 ఏండ్ల బాలిక కవిత హడ్డు బంగి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల లో ఆరవ తరగతి చదువుతోంది. కవితకు 14 తేదిన నుండి 18 వరకు జ్వరం తో బాధ పడుతోంది. బాలిక తల్లి దండ్రులు చికిత్స కోసం కొత్తూరు లో గల ఆర్ యం పి (ప్రైవేట్ వైద్యుడు) నాగేశ్వ రరావు దగ్గరకు తీసుకొని వచ్చారు. ఆయన రక్త పరీక్షలు జరిపి ప్లేలెట్స్ తక్కువ గా ఉన్నాయని చెప్పి ఫ్లూయడ్స్ ఎక్కించి,యాంటీ బయోటిక్స్ ఇచ్చి ఇంటికి పంపించి వేశాడు. ఆర్ యం పి వైద్యం వలన శరీరం పొంగులు వచ్చాయి. మళ్ళీ ఆర్ యం పి డాక్టర్ నాగేశ్వరరావు తీసుకొని వచ్చారు.పరిస్థితి బాగులేదని సీతంపేట ఆసుపత్రికి తీసుకొని వెళ్లిపోవాలని చెప్పడం తో చికిత్స కోసం సీతంపేట తరలించారు. బాలిక పరిస్థితి విషమించడం తో సీతంపేట డాక్టర్లు23న విశాఖ కేజీహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ 24 న బాలిక మృతి చెందింది. బాలిక కు సక్రమంగా వైద్యం జరగక పోవడం వల్ల మృతి చెందిందని కేజీహెచ్ సూపరెండెంట్ నిర్ధారిస్తూ సీతంపేట ప్రాజక్ట్ ఆఫీసర్ కు వ్రాతపూర్వకంగా తెలియ జేశారు. కేజీహెచ్ సూపరెండెంట్ లెటర్ పై స్పందించిన ఐటీడిఎ పీఓ దర్యాప్తు జరిపి నివేదిక అందజేయాలని కురిగాం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్ ఆదేశించారు.బాలిక కవిత కు జ్వరం వచ్చిన వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది వెంటనే స్పందించలేదని బాలిక తల్లిదండ్రులు పిర్యాదు పై పాఠశాల కు వెళ్లి విచారణ జరిపి వాస్తవ నివేదిక అందజేయాలని పీఓ మెడికల్ ఆఫీసర్ ప్రసన్నను ఆదేశించారు. ఈ విషయం పై మెడికల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్ వద్ద ప్రస్థావించగా జరిగిన సంఘటన పై విచారణ కు పీఓ ఆదేశించడం వాస్తవమేనని తెలియ జేశారు. అదేవిధం పాఠశాల లో చోటు చేసుకొన్న పరిణామలపై విచారణ కు తనకు పీఓ ఆదేశించారని అన్నారు. పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదిక పీఓ కు రెండు మూడు రోజుల్లో అందజేస్తామన్నారు.

## పంచాయితీలో పందుల స్వైర విహారం

**– అనారోగ్యానికి గురవుతున్న పట్టణ ప్రజలు**

**– కనీస స్పందన లేని పంచాయితీ**

**నరసన్నపేట, అక్టోబర్ 31, మేజర్న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఇందిరానగర్, గాంధీనగర్,ప్రశాంతినగర్ ప్రాంతాలలో పందుల సంచారం అధికమైందని, దానివల్ల రోగాల వ్యాప్తి తో ప్రజలు తీవ్ర భయాందోళన గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని, ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ చూపడం లేదని, స్థానికులు అంటున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, విపరీత దోమల వ్యాప్తితో అనేకమంది విషజ్వరాలకు గురవుతున్నారని పట్టణ ప్రజలు తెలియజేశారు. అధికారులు నిర్లక్ష్య వైఖరిని వీడి ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీ అందించవలసిన కనీస సేవలు, పారిశుధ్యం, త్రాగునీరు అందించడంలో కూడా పూర్తిగా విఫలమైనారని, గత మూడు రోజుల నుండి గాంధీనగర్ పరిసర ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా నిలిపివేయడం దీనికి నిదర్శనం అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.



## దొంగతనం దాడి కేసును చేదించిన సారవకోట పోలీసులు..

**నరసన్నపేట, అక్టోబర్ 31, మేజర్న్యూస్:** సారవకోట మండలం బుడితి గ్రామానికి చెందిన నిక్కు చెల్లమ్మ (78)పై దాడికి పాల్పడి దొంగతనం చేసిన ఇరువురిని సారవకోట పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు తెలియజేసిన వివరాల మేరకు ఈనెల 28వ తేదీ అర్ధరాత్రి బుడితి పెద్ద వీధిలో నివసిస్తున్న నిక్కు చెల్లమ్మ వద్ద ఉన్న ముక్కు బెసర్లు, చెవి దుద్దులు దొంగతనం చేసేందుకు రావాడ దేవి శ్రీ ప్రసాద్, తీయల గోపి ప్రయత్నించగా, అప్రమత్తమైన చెల్లమ్మ కేకలు వేయడంతో దగ్గర్లోని ఇనుపు చెవ్వను ఆమె గొంతులోకి దింపి బంగారు ఆభరణాలు దొంగలించకపోయారు. చెల్లమ్మ తనపై జరిగిన దాడి దొంగతనం సంఘటనను సారవకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ అనిల్ కుమార్, డీఎస్పీ లక్ష్మణరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు పర్యవేక్షణలో దర్యాప్తు ప్రారంభించి శుక్రవారం సారవకోట మండలం బొంతు జంక్షన్ వద్ద వారు ఇరువురిని అరెస్టు చేశారు. వారి నుండి బంగారు ఆభరణాలు రికవరీ చేశారు. కేసు చేదించడంలో ప్రతిభ కనబరిచిన సిఐ శ్రీనివాసరావును, సారవకోట ఎస్సై అనిల్ కుమార్ ను, పోలీస్ సిబ్బందిని ఎస్పి మహేశ్వర్ రెడ్డి అభినందించారు.






## నేడు నందిగాం లో మంత్రి పర్యటన

**నందిగాం, అక్టోబర్ 31, మేజర్న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు నందిగాం మండలం లో పర్యటించనున్నారని కార్యాలయ సిబ్బంది పత్రిక ముఖంగా తెలియజేశారు. పర్యటన వివరాలు కార్యక్రమాలు, ఈ క్రింది విధంగా ఉన్నాయి ఉదయం 09.00 గంటలకు నందిగాం మండలం నరేంద్రపురం జంక్షన్ వద్ద వల్లభరాయుడుపాడు రోడ్డు శంకుస్థాపన. ఉదయం 09.30 గంటలకు పాలూరు



**– మొజ్జవాడ రహదారి వల్లభరాయుడుపాడు**

జంక్షన్ వద్ద ప్రారంభోత్సవం. ఉదయం 09.40 గంటలకు వల్లభరాయుడుపాడు వద్ద

**– డి.ఆర్.సి పురం రహదారి శంకుస్థాపన కార్యక్రమం**

ఉదయం 09.50 గంటలకు వల్లభరాయుడుపాడు

**– పాతటెక్కలి రహదారి ప్రారంభోత్సవం**

ఉదయం 10.00 గంటలకు వల్లభరాయుడుపాడు గ్రామంలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమం మరియు స్థానికులతో మాటామంతి కార్యక్రమం. వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రజలు, నాయకులు, అధికారులు పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.

## చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కోటబొమ్మాళి, అక్టోబరు 31, మేజంన్యూస్:** మండలం పెద్దబమ్మిడికి చెందిన బలివాడ మోహన్ (45) నిమ్మాడ–తిలారు రోడ్డులోని గ్రానైట్ కంపెనీకి సమీపంలోని తోటలో చెట్టుకు ఉరివేసికొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే మృతుడు భార్య హేమలత, కుమార్తెలు ఉన్నారు. మృతుడు గత ఐదేళ్ళ క్రితం చిన్నబమ్మిడి జంక్షన్లోని వేబ్రిడ్జిలో కంప్యూటర్ ఆపరేటర్గా పని చేశాడు, ఇతని భార్య పెద్ద బమ్మిడి గ్రామంలో చిన్న కిరాణి షాపును నడిపేది. వ్యాపారం సరిగా లేక శ్రీకాకుళంలో ఉన్న తన చెల్లెలు దగ్గరకు రెండు ఏళ్ళ క్రితం కుటుంబంతో వెళ్ళిపోయారు. శ్రీకాకుళం కొత్తరోడ్డు దగ్గర కిరాణీ షాపు నడుపుతున్నారు. మృతుడు గత కొంత కాలంగా మానసికరుగ్మతతో బాదపడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఇదివరలో ఒక సారి ఇంట్లోనే ఉరివేసుకొనే ప్రయత్నం చేయగా ఇంట్లో వారు గమనించి వారించటం జరిగింది. గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో నిమ్మాడ జంక్షన్ వద్ద తన అన్న తిరుపతి ఇంటికి వచ్చాడని, వారి కిరాణీ షాపులోనే కాసేపు పడుకొని భోజనం చేయమనగా చేయకుండా వదినకు డబ్బులు అడిగాడని, అనంతరం తాడు కావాలని అడుగగా అమె లేదని చెప్పగా అక్కడ నుంచి జలుమూరు మండలం కొండకామేశ్వరి పేట తన చెల్లెలు కరకవలస జ్యోతి దగ్గరికి వెళతానని చెప్పి వెళ్ళిపోయాడని అమె వివరింది, అ తరువాత ఎక్కడకు వెళ్ళిపోయాడని ఎవ్వరు అడడకపోగా, మృతుడు చెట్టుకు ఉరివేసుకొని ఉన్న విషయం గ్రానైట్ సిబ్బంది చూసి స్థానిక పోలీసులకు, మృతుడు కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు భార్య హేమలత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు.



## రౌడీషీటర్లకు తహసీల్దార్ ఆఫీస్ లో బైండోవర్




**ఆరిలోవ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 20 మంది రౌడీ షీటర్లను శుక్రవారం తహసీల్దార్ ఆఫీస్ లో బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సీఐ హెచ్. మల్లేశ్వరరావు మాట్లాడుతూ.. నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చీ ఆదేశాలు మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను శాంతి భద్రతాల దృష్ట్యా ఎమ్మార్వో ఆఫీసులో బైండ్వరు చేయిస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో ఎవరైనా పాల్గొంటే పీడీ యాక్ట్ నమోదు చేసి, అవసరమైతే ఫిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ ను నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. హద్దు మీరి ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు రెండు లక్షలు జరిమానాతో కూడిన బైండోవర్ను వ్రాయించినట్లు సీ ఐ తెలిపారు.

## రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించిన పద్మనాభం పోలీసులు




**పద్మనాభం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** పద్మనాభం పోలీసు వారు భారత ఐక్యత స్ఫూర్తి కి ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ సీహెచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు, విద్యార్థులు, స్థానిక యువత తో కలిసి సమైక్యతా పరుగు నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో రన్ ఫర్ యూనిటీని మార్మోగించారు. పోలీసు స్టేషన్ ప్రాంగణం నుండి ప్రారంభమైన ఈ రన్, కృష్ణాపురం స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల వరకు కొనసాగింది. అనంతరం సీహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ, దేశ సమానత్వం కాపాడటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర అపారమని తెలిపారు. భారత దేశ సమైక్యానికి శిల్పిగా పరిగణించే పటేల్ జీ 150వ జయంతి సందర్భంగా ఆయనకు వినమ్రంగా నివాళి అర్పిస్తున్నామన్నారు. సమాజంలోని ప్రతి పౌరుడు ఐక్యత భావాన్ని నెరపడం అవసరమని ఆయన పేర్కొన్నారు. యువతలో జాతీయ సమైక్యతా స్ఫూర్తిని మేల్కొలిపే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ జె సురేష్, ఎ.ఎస్ఐ సీతాపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజిలెన్స్ ఎస్పీ ప్రసాద్ రావు పదవి విరమణ శుభాకాంక్షలు

**– శ్రీనివాస కారు కేర్ అధినేత బోని శ్రీనివాస రావు**



**ఆరిలోవ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** పోలీస్ శాఖలో ఎస్సైగా చేరి విధి నిర్వహణలో అంకితభావంతో వివిధ హోదాలలో పనిచేసి శాంతి భద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందించిన శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావు పదవి విరమణ జరుపుకుంటున్న నేపథ్యంలో జీవీఎంసీ, 13వ వార్డులో గల శ్రీనివాస కారు కేర్ అధినేత బోని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అవినీతి రహిత విధానంతో దేశ అభివృద్ధి సాధ్యం



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** అవినీతిరహిత సమాజ నిర్మాణంతో దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫీజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ప్రొఫెసర్ ఏ. పల్లవి అన్నారు. శుక్రవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫిసజికల్ ఎడ్యుకేషన్ విభాగం లో విద్యార్థుల తో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా అవినీతికి దూరంగా ఉంటామని దేశ ప్రగతిలో భాగమవుతామని, అభివృద్ధి చెందిన భారతావని నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ ను ప్రొఫెసర్ ఎన్. విజయమోహన్ చేఇంచారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయ్ మోహన్ మాట్లాడుతూ యువత దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఆరోగ్యవంతమైన మానవ వనరులతో దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. నైతిక విలువలు, ఉన్నతమైన మేధో సంపత్తితో యువత తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని చెప్పారు. తద్వారా దేశంలో నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక ప్రగతిలో యువత ముఖ్య భూమిక పోషించాలని చెప్పారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగడం వలన దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. యువత దేశం ప్రథమం అనే నినాదంతో ముందుకు సాగాలనిన్నారు. ఈ కార్యక్రమం లో ఫాకల్టీ, నాన్ టీచింగ్ స్టాఫ్ పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామకంఠం భూమిని ఆక్రమించిన మాజీ సైనిక ఉద్యోగి

**– రామాలయం నిర్మాణం కోసం కేటాయించిన భూమి ఆక్రమణ – పంచాయతీ పెద్దలపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదు – 70 ఏళ్ల నాటి దేవుడు భూమిని తన సొంతం అంటున్న మాజీ సైనికుడు**




**పద్మనాభం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం రేవిడి పంచాయితీ పరిధిలో రౌతులపాలెం గ్రామంలో పూర్వం నుండి ఉన్న రామాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో, గ్రామంలో ఉన్న గ్రామస్తులందరూ శిథిలావస్థలో ఉన్న రామాలయాన్ని పగలగొట్టి, నూతన రామాలయాన్ని నిర్మించాలని తీర్మానం చేసుకున్నారు. పూర్వ నుండి ఉన్న రామాలయం కి చుట్టువైపులా కొంత ఖాళీ స్థలాన్ని కూడా రామాలయం అవసరాల నిమిత్తం విడిచిపెట్టడం జరిగింది. అయితే ఇదే అదునుగా చూసుకొని కొంతమంది షాపులు, పాడి పశువులను ఉంచడం కోసం పందిరిపాక వేసుకున్నారు. పంచాయతీ పెద్దలు ఎవరైతే రామాలయం కు కేటాయించిన స్థలంలో నిర్మాణాలు చేపట్టారో వారికి నూతన రామాలయం నిర్మిస్తున్నామని, షాపులు తీసివేయాలని చెప్పగా వెంటనే వారు షాపులు తీసివేయడం జరిగింది. అయితే ఎవరైతే పందిరిపాక వేసుకున్న మాజీ సైనిక ఉద్యోగి మోపాడ ఆదినారాయణ మాత్రం పంచాయతీ పెద్దలను మూడు నెలలు సమయం ఇవ్వాలని కోరగా, దానికి స్పందించిన పంచాయతీ పెద్దలు మాజీ సైనిక ఉద్యోగికి అడిగిన సమయం ఇచ్చారు. అయితే మూడు నెలల తర్వాత పందిరిపాక తీసివేయాలని పంచాయతీ పెద్దలు ఆ మాజీ సైనిక ఉద్యోగిని కోరగా, నేను తీయనని,ఇది నా సొంత స్థలం అని నాకు నచ్చినట్లుగా ఉపయోగించుకుంటానని పంచాయతీ పెద్దలు, గ్రామ ప్రజలతో గొడవకు దిగడం జరిగింది.

**70 ఏళ్ల నాటి దేవుడు భూమిని తన సొంతం అంటున్న మాజీ సైనికుడు**

70 ఏళ్ల క్రితం రామాలయం నిర్మాణం కోసం, రామాలయం అవసరాల నిమిత్తం కేటాయించిన గ్రామకంఠం భూమిని తన సొంత భూమి అని పంచాయతీ పెద్దలు, గ్రామ ప్రజలతో మాజీ సైనిక ఉద్యోగి మోపాడ ఆదినారాయణ వాగ్వాదానికి దిగడం చర్చనీయాంశం అయింది. గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో అది దేవునికి సంబంధించిన స్థలమని, అది దేవుని మందిరం నిర్మాణం నిమిత్తమే వదిలేయాలని గ్రామ ప్రజలందరూ చెప్పినప్పటికీ ఎవరి మాట ఆ మాజీ సైనిక ఉద్యోగి వినటం లేదు.

**పంచాయతీ పెద్దలపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదు**

అక్టోబర్ 21వ తేదీన తనకు,తన కుటుంబానికి రక్షణ కల్పించాలని పద్మనాభం పోలీస్ స్టేషన్లో పంచాయతీ పెద్దలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఇది తెలిసిన పంచాయతీ పెద్దలు గ్రామ ప్రజలందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. 70 ఏళ్ల క్రితం రామాలయం నిర్మాణం, రామాలయం అవసరాల నిమిత్తం కేటాయించిన స్థలంలో అక్రమంగా నిర్మించిన పందిరిపాకను మూడు నెలలు సమయం ఇవ్వాలని కోరిన వ్యక్తి, ఇలా తమ గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలందరి పై పోలీసులకు ఫిర్యాదు చేయడంపై గ్రామస్తులందరూ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న దేవుడు భూమినే విడిచిపెట్టని వ్యక్తి దేశం కోసం ఏం చేస్తాడని గ్రామ ప్రజలందరూ వాపోతున్నారు.

**ఫిర్యాదు పై విచారించడానికి వచ్చిన పోలీసులపై దౌర్జన్యం**

తనకు తన కుటుంబానికి పంచాయతీ పెద్దల నుండి రక్షణ కల్పించాలని పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు నిమిత్తం, విచారణ జరపడానికి వచ్చిన స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ జె సురేష్, సిబ్బందిపై మాజీ సైనికుడు మోపాడ ఆదినారాయణ సోదరుడు దురుసుగా ప్రవర్తించడం జరిగింది. అంతేకాకుండా విచారణ జరిపే సమయంలో ఫిర్యాదు చేసినటువంటి మోపాడ ఆదినారాయణ పోలీసులకు అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశం అయ్యింది. మోపాడ ఆదినారాయణ తప్పు చేసాడు కాబట్టే పోలీసులు విచారణకు వచ్చే సమయంలో విచారణకు హాజరు కాలేదని గ్రామస్తులు వాపోతున్నారు. రామాలయం నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో రామాలయం నిర్మాణం జరిగేలా సహకరించాలని గ్రామస్తులంతా పోలీసులకు విజ్ఞప్తి చేసారు.

# హెూర్డింగ్ల ఏజెన్సీ లతో మేయర్ సమీక్ష

**విశాఖపట్నం, అక్టోబర్ 31, మేజర్ న్యూస్:** జీవీఎంసీ పరిధిలో ఎన్ని ప్రకటనల హెూర్డింగులు ,బోర్డులు ఉన్నాయని, వాటి పూర్తి వివరాలను నివేదించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్లో జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఏ. ప్రభాకర్ రావు, ఇతర ప్రణాళిక అధికారులు, ప్రకటన హెూర్డింగుల ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రకటన ఏజెన్సీలు ఎన్ని ఉన్నాయని మేయర్ ఆరా తీశారు. పార్ట్నర్షిప్ సమ్మిట్ కు ప్రకటన బోర్డులను ప్రదర్శించాలని అందుకు తగిన చర్యలను చేపట్టాలని, అలాగే లైటింగ్ ఉన్న బోర్డులకు, లైటింగ్ లేని బోర్డులకు, ఎలక్ట్రానిక్ బోర్డులకు ఎంతెంత ప్రకటన పన్నులను వసూలు చేస్తున్నారని, ఒక్కొక్క ఏజెన్సీ ఎంత వసూలు చేస్తున్నాయో మొదలైన వివరాలను కూలంకుశంగా మేయర్ అడిగి తెలుసుకున్నారు. బస్ స్టాప్ లు, ట్రాఫిక్ హైలాండ్, బి ఆర్ టి ఎస్ రోడ్ల వద్ద ఎన్ని బోర్డులు ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నారని అడిగి తెలుసుకుని అన్ని వివరాలతో కూడిన నివేదికను తయారుచేసి సమర్పించాలని సిసిపి ప్రభాకర్ రావుకు మేయర్ ఆదేశించారు.






# పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది

**- మరో మారు స్పష్టం చేసిన ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** స్వామి భక్తికి నిదర్శనంగా ఉంటూ గురుభక్తిని చాటుకుంటూ దైవభక్తితో అమ్మవారి సేవలో తరిద్దామనుకున్న పీలా నాగ శ్రీనుకు మరో మారు నూకాంబికా అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గా నియామకం చేసి పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవుల వాటంత అవే వస్తాయని విషయాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల నిజం చేశారు. రాజకీయంగా ఎంతో కీలకంగా మారిన అనకాపల్లి నియోజకవర్గంలో కూటమిలో అన్ని పార్టీల నాయకులను ఒప్పించి ఏకదాటిపై తీసుకువచ్చి ఆలయాలకు నూతన కమిటీ చైర్మన్ లను ఏకగ్రీవంగానే నియమించేటట్టు చేసి మరో మారు ప్రజల మన్నలను పొందుతున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. ఎన్నికలవరకే పార్టీలు తర్వాత మనమంతా ఒకటే అనే నినాదంతో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కొణతాల పలువురుకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

## తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించిన బిజెపి నాయకులు



**అచ్చుతాపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం జగ్గన్నపేట గ్రామం. కాజీ పాలెం గ్రామంలో తుఫాను కారణంగా దెబ్బతిన్న రైతులకు ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు మరియు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర మైనార్టీ మోర్చా బిజెపి అధ్యక్షులు సయ్యద భాషా సూచన మేరకు అలాగే జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు సలహా మేరకు అనకాపల్లి జిల్లా మైనార్టీ మోర్చా బిజెపి అధ్యక్షులు షేక్ ఇబ్రహీం భాష అలాగే ఆంధ్రప్రదేశ్ ఎన్. డి . కార్పొరేషన్ డైరెక్టర్ ముంపు గురైన కాజీ పాలు జగ్గయ్యపేట గ్రామ కాపురస్తులు పచ్చి కూర నారాయణరావు మరియు కాజీపల్లి వాసి పీల రాజులమ్మ ఈ ఇరువురు వరుపలములు పూర్తిగా మునిగిపోయినవి. ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేయడం జరుగుతుంది . ఈ రైతులకి నష్ట పరిహారం ఇప్పించవలసిందిగా కోరడమైనది.

# తుఫాను నష్టనివారణలో జిల్లా యంత్రాగానికి అభినందనలు

**- నలుగురిని రక్షించిన రెస్క్యూ బృందాలు**

**- హోం మరియు విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత**

**అనకాపల్లి ప్రతినిధి /ఎస్.రాయవరం, అక్టోబరు 31, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా ముందుజాగ్రత్తలు తీసుకున్న జిల్లా యంత్రాగానికి, అహర్నిషలు శ్రమించిన జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ కు అభినందనలు తెలియజేస్తున్నట్లు హోం మరియు విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాంబిల్లి మండలం రజాల అగ్రహారం వద్ద శారదానదికి గండి పడిన ప్రాంతాన్ని పార్లమెంటుసభ్యులు సి.ఎం.రమేష్, జిల్లా కలెక్టరు విజయకృష్ణన్, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారదానది గట్టుకు జనావాస ప్రాంతాలలో ఎటువంటి గండ్లు పడకుండా జిల్లా యంత్రాగం కృషిచేసిందని, కాని విపత్కర పరిస్థితులలో రాంబిల్లి మండలం రజాల అగ్రహారం వద్ద శారనానదికి గండి పడిన కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా చర్యలు తీసుకున్న జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనసభ్యులు విజయ కుమార్ గత రెండు రోజులుగా రాత్రిపగలు ఇక్కడే ఉండి జనావాసాలపైకి నీరుపోకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ గండి వలన సుమారు 400 ఎకరాలు పంటనష్టం జరిగిందని, ప్రాణనష్టం జరుగకుండా పొలాలలో చిక్కుకున్న నలుగురిని రెస్క్యూ బృందాలు రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో తాత్కాలికంగా



గండిపూడ్చివేత పనులు చేపడుతున్నట్లు, సుమారు 35 వేల ఇసుకబస్తాలు సిద్దంచేయడం జరిగిందని తెలిపారు. శాశ్వత పరిష్కారానికి 2.50 కోట్లతో నీటిపారుదలశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్దంచేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలో 2000 హెక్టార్లలో పంటనష్టం, 100హెక్టార్లతో ఉద్యానపంటలకు నష్టం జరిగిందని, ఎక్కడా విద్యుత్ అంతరాయం రాకుండా ముందుగా అవసరమైన విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ ఫార్మర్స్ సిద్దంచేసుకొని వెంటనే సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. తుఫాను సమయంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్న రెవిన్యూ, పోలీసు, ఫైర్, గ్రామీణ నీటిసరఫరా, ఇరిగేషను, వైద్యశాఖ, విద్యుత్ శాఖ, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, పంచాయతీ తదితర శాఖల సిబ్బంది అందరికీ ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్ నారి మహిళల సంక్షేమానికి కొత్త దిశ

**- మహిళా సమాఖ్యలో "మన డబ్బులు మన లెక్కలు" ఆన్‌లైన్ యాప్ శిక్షణ ప్రారంభం**



**అచ్చుతాపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వార నిర్వహించబడుతున్న డ్వాక్రా మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "మన డబ్బులు మన లెక్కలు" ప్రోగ్రామ్ కింద ఆన్‌లైన్ యాప్ ఉపయోగ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభం అయింది. ఈ శిక్షణలో మహిళలకు వ్యక్తిగత ఐడీ నంబర్ ద్వారా తమ పొదుపుల వివరాలు, ప్రభుత్వ రుణాలతో సంబంధిత అన్ని సమాచారం వారి స్మార్ట్‌ఫోన్లపై సులభంగా తెలుసుకోవటం, రుణాల పొందటం, లావాదేవీల పారదర్శకత పెరగడం వంటి అనేక ఉపయోగాలు పరిచయం చేయబడ్డాయి. లీగల్ కంప్లైన్స్ కో ఆర్డినేటర్ జివి రమణ, ఎ పి ఎం ఎస్ శ్రీనివాసరావు, సీసీలు రమేష్, నాగరాజు, పద్మావతి, దేముడు, రాంబాబు, సరోజినీ హాజరుకావటం వలన ఈ కార్యక్రమం మరింత బలం పొందింది. ఈ యాప్ ద్వార మహిళలకు డిజిటల్ సాక్షరత, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచుకోవడానికి అవకాసాలు కల్పిస్తూ ప్రభుత్వ సేవలను ప్రత్యక్షంగా చేరవేస్తోంది.

## పి పి పి పద్ధతిలో చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ని డిస్టలరీ గా మార్పు

**: ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు**

**రావికమతం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** చోడవరం షుగర్ ఫ్యాక్టరీని పి పి పి ద్వారా డిస్టలరీగా మార్పుకు ప్రయత్నాలు చేస్తున్నామని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. శుక్రవారం ఆయన నేటి దినపత్రిక సూర్యతో మాట్లాడుతూ ప్రస్తుతం చెరుకు కు రైతుకు ఇచ్చే మద్దతు ధర



దీనిని పంచదారగా తయారు చేసేందుకు అయ్యే ఖర్చు కన్నా బహిరంగ మార్కెట్లో పంచదార తక్కువ ధరకే దొరుకుతుందన్నారు. ఫ్యాక్టరీలో తయారుచేసిన పంచదార బహిరంగ మార్కెట్లో విక్రయించడం వలన ఫ్యాక్టరీకి ప్రతి ఏటా నష్టాలు వస్తున్నాయన్నారు. దీని నుంచి బయటపడేందుకు షుగర్ ఫ్యాక్టరీని డిస్టలరీ గా మార్పు చేయడం తప్పనిసరి అన్నారు. దీనికోసం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పద్ధతిలో తీసుకునేందుకు ముందుకొచ్చే పారిశ్రామిక వేత్తల కోసం అన్వేషిస్తున్నామని చెప్పారు. డిస్టలరీగా మార్పు చేసినప్పటికీ ఫ్యాక్టరీ సభ్యులకు సిబ్బందికి పూర్తిగా బకాయిలు చెల్లిస్తామని వివరించారు. కొత్తగా రూపుదిద్దుకునే డిస్టలరీ లో అర్హులైన షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు అందరకు తిరిగి ఉపాధి కల్పిస్తామన్నారు. ప్రస్తుతం చెరుకు సాగు చేసే భూములలో మొక్కజొన్న సాగు కు చైతన్యవంతులు చేస్తామని తెలిపారు. బి.యన్ రోడ్డు లో ఇంకను అభివృద్ధి పరచవలసిన రోడ్డు, పడ్డాది విజయరామరాజుపేట వద్ద బ్రిడ్జిలు నిర్మాణానికై యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి పై ఒత్తిడి తెచ్చామన్నారు. దీనికోసం మంజూరు చేసే నిధులపై నవంబర్ మొదటి వారంలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని వివరించారు.

## నర్సీపట్నంలో వివాహిత ఆత్మహత్యలి

**నర్సీపట్నం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. పట్టణ సీఐ జి గోవిందరావు అందించిన వివరాల ప్రకారం మునిసిపాలిటీలోని గణేష్ నగర్ కు చెందిన పైన లీలా షర్మిల (26) గురువారం సాయంత్రం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఇటీవలే మృతురాలుకి హైదరాబాదుకు చెందిన వ్యక్తితో వివాహమైందని, మృతురాలు కొన్ని సంవత్సరాలుగా గైనిక్ సమస్యకు చికిత్స తీసుకుంటుందని, అప్పుడప్పుడు తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడేదని, ఈనెల 24న హైదరాబాదు నుండి తన కుమార్తె నర్సీపట్నం వచ్చి తన వద్ద ఉంటున్నట్లు, గురువారం సాయంత్రం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారని సిఐ తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని, దీనిపై మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దర్యాప్తు ప్రారంభించారని, మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారని, కేసు దర్యాప్తులో ఉందని పట్టణ సీఐ వెల్లడించారు.

## విద్యుత్ షాక్ తో మహిళా మృతి

**మునగపాక, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మండలంలో మడకపాలెం గ్రామానికి చెందిన మహిళ నగిశెట్టి సన్యాసమ్మ (60)శుక్రవారం కరెంటు షాక్ వలన మరణించడం జరిగింది, మరణానికి గల కారణం, గ్రామాన్ని ఆనుకుని ఒక పాపాయి చెట్టు ఉన్నది, ఆ చెట్టుపై ఉన్న కరెంటు వైర్లు ఒకదాన్ని ఒకటి తాకడం వలన ఒక కరెంటు వైర్ మంట వచ్చి తెగిపడిపోయింది అదే సమయంలో అటుగా వస్తున్న ఆమె అనుకోకుండా ఆ కరెంటు వైర్ ను కాళ్లతో తొక్కడం వలన ప్రమాదవశాత్తు వెంటనే అక్కడికక్కడే మృతి చెందారు. దీనిపై ఎస్సై పి ప్రసాద్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అదేవిధంగా పోస్టార్టం పూర్తి చేసి వారి బంధువులకు అప్పచెప్పడమైనది.






# రావివలసలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**– పరిశీలించిన ఎంపీడీవో జి పైడితల్లి**
**– సర్పంచ్ బొత్స అప్పడు, కార్యదర్శి రంభ శశి ఆధ్వర్యంలో కార్యక్రమం – కార్యదర్శి రంభ శశిభూషణ రావు ఆధ్వర్యంలో ర్యాలీ – పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్యం పనులు**



**గరుగుబిల్లి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావివలస గ్రామ పంచాయతీల్లో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచా యతీ సర్పంచ్ బొచ్చ అప్పడు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశి భూషణరావు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది.అదే విధంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్య దర్శి రంభ శశిభూషణరావు ఆధ్వ ర్యంలో నిర్వహించిన ర్యాలీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం గ్రామ పంచా యతీ సర్పంచ్ బొచ్చ అప్పడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలోని పక్కా కాలువల్లో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ రిలీజ్ చేయడం జరిగిందన్నారు.తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచడం జరుగుతోందని పేర్కొన్నారు.పక్కా కాలువల్లో దోమల నివారణ మందు ను పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించాలని తెలిపారు. పక్కా కాలువల్లో పూడికలు,తొల గింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామ పంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నా మని కార్యదర్శి శశిభూషణరావు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది సిహెచ్ మన్మ ధరావు, డి శ్రీజ, బి కె ఉషాలత తది తరులు పాల్గొన్నారు.

# పాలకొండ లో మెగా రక్తదాన శిబిరం



**పాలకొండ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ మాధవరావు ఆదేశాల మేరకు పాలకొండ డి.ఎస్.పి.రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పాలకొండలో మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. పాలకొండ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఈ రక్తదాన శిబిరాన్ని డి.ఎస్.పి.రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్తం లేక ఎందరో అభాగ్యులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలందరూ ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని ఇతర ప్రాంతాలకు తరలించకుండా, తమ పాలకొండ ఏరియా ఆసుపత్రిలోనే నిల్వ ఉంచుతామని డి.ఎస్.పి. రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్లా కొండలరావు మాట్లాడుతూ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఎందరి జీవితాల్లోనో ఆనందాన్ని నింపడానికి దోహదపడతాయని కొనియాడారు. ఈ రక్తదాన శిబిరం నిర్వహణకు అవసరమైన సామగ్రిని పల్లా కొండలరావు తన వంతు సహాయంగా అందించారు. “రండి! రక్తదానం చేద్దాం, ప్రాణాలు కాపాడుదాం” అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, సేవా స్ఫూర్తిని చాటుకున్నారు.ఈ రక్తదాన శిబిరం లో 104 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమం లో పాలకొండ సిఐ ఎ ప్రసాదరావు, ఎస్సై లు ప్రయెగమూర్తి, కళాదర్, అమ్మన్నారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపినట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. డంపింగ్ యార్డ్ వద్ద వ్యర్ధాన్ని రీసైక్లింగ్ చేసే యూనిట్లు ఆయన శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను సంపదగా మార్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. తరుణ్ ఏజెన్సీ చెత్తను రీసైక్లింగ్ చేసే చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. దశలవారీగా చెత్తనంతటిని రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. కొన్ని దశాబ్దాలుగా దుర్గంధ భరితంగా ఉండే ఈ ప్రాంతం పచ్చని వనముగా తయారు చేసే ప్రణాళిక సిద్ధం చేశామని ఎమ్మెల్యే వివరించారు. చెత్త అంతటినీ రీసైక్లింగ్ చేసిన తర్వాత అక్కడ మొక్కలు తదితర వాటిని పెంచి సుందరమైన వనంగా తీర్చిదిద్దుతామన్నారు. డంపింగ్ యార్డ్ సమస్య త్వరలోనే పూర్తిగా పోతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏదైనా మాట ఇచ్చిందంటే దానిని చేసి చూపుతుందని మరోసారి రుజువు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనం గుడి ఆవరణలో రెండు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు

- **ఇన్నాళ్లకు మరుగుదొడ్లుకు మోక్షం**
- **వాటర్ ట్యాంక్ నుంచి కిందకు దిగిన చెట్లు**
- **మరో రెండు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తామంటున్న ఈవో**
- **సూర్య కథనానికి స్పందించిన అధికారులు**
- **దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఆలయ అధికారులు**




**మక్కువ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** సూర్య దినపత్రిక కథనానికి శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయ అధికారులు స్పందించారు. వనం గుడి ఆవరణలో దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఆవరణలో అధిక కాంతిని వెదజల్లే రెండు విద్యుత్ ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ నెల 28 వ తేదీన “ సూర్య దినపత్రిక ”లో కోట్ల రూపాయలు ఆదాయం ఉన్న ఆలయానికి నాలుగు లైట్లుకు టికానా లేదా..? ” అన్న కథనాన్ని ప్రచురించడం జరిగింది. ఆలయ ఆవరణ అంధకారం నెలకొందని, ఈ కారణంగా వేకువ జామున అమ్మవారిని దర్శించుకునే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని , ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయని , స్నానపు గదుల భవనం పై ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ పై చెట్లు మొలిచాయని , ఆవరణలో కాళీ మద్యం సీసాలతో ప్రమాదకరంగా కుప్పల తెప్పలుగా ఉన్నాయన్న కథనాన్ని ప్రచురించడం జరిగింది. ఇందుకు స్పందించిన ఆలయ అధికారులు గడచిన రెండు రోజులుగా దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గత కొన్నాళ్లగా కంపు కొడుతున్న మరుగుదొడ్లను శుభ్రం చేశారు. అలాగే నీటి ట్యాంక్ పైకెక్కిన చెట్లను కిందకు దించారు. వనం గుడి ఆవరణలో కాంతివంతమైన రెండు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు. ఆవరణలో ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయడంతో ఆలయ పరిసరాలు విద్యుత్ కాంతులతో వనం గుడి గతం కంటే , ప్రత్యేకంగా భక్తులకు దర్శనమిస్తుంది. మూడు వేల రూపాయలు విలువచేసే రెండు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు వెల్లడించారు. మరో రెండు లైట్లు త్వరలో ఆవరణలో ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించి వనం గుడి వద్ద దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఆలయ అధికారి బి శ్రీనివాసరావును గ్రామస్తులతోపాటు భక్తులు అభినంధిస్తున్నారు. ఆలయ పరిధిలో ఇంకా మిగిలిన దిద్దుబాటు చర్యలు చేపడితే వనం కి భక్తుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా అమ్మవారి ఎదుట కుర్చీల మీద కూర్చునే సంస్కృతికి స్వస్తి చెప్పాల్సిన ఉందని భక్తులు కోరుతున్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసే అటువంటి విధానాలపై ఆలయ అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తులు , భక్తులు కోరుతున్నారు. అలాగే వనం గుడి ఆవరణలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలతోపాటు కాళీ మద్యం సీసాలను తొలగించే చర్యలు చేపడుతూ , రాత్రి వేళల్లో ఆలయ ఆవరణలో మద్యం సేవించకుండా పర్యవేక్షణ చేపట్టాలని భక్తుల కోరుతున్నారు. వనం గుడి ఆవరణలో మరో రెండు ఫ్లడ్ లైట్లు వీలైనంత త్వరలో ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.



# దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించిన నిమ్మక జయకృష్ణ



**పాలకొండ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** వీరఘట్టం మండలం గడగమ్మ, చిదిమి గ్రామలలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాన్ని, దెబ్బతిన్న వరి పొలాలను స్వయంగా పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు భరోసానిస్తూ, ప్రభుత్వం నుండి నష్టపరిహారం మంజూరుకు హామీ ఇచ్చి, సంబంధిత ఉద్యానవన శాఖ అధికారికి, రైతులకు రావలసిన నష్ట పరిహారాన్ని వచ్చేలా నష్టపోయిన పంటలును నమోదు చేయమని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉదయ భాస్కర్, పవన్ ఇమారక, నాయుకులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి



మీ ఆకస్మిక మరణం మాకు తీరనిలోటు..
దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని సదా ఆ భగవంతుని ప్రార్థిస్తూ..
అశ్రునయనాలతో అంజలి ఘటిస్తూ..
మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం.

కీ॥శే॥ కిలాని పైడిరాజు గారు
S/o జిట్టయ్య (లేటు)
మరణం : 20-10-2025

– శ్రేయోభిలాషులు
కనకరాజు, లక్ష్మణ్, మోహన్,
శ్రీను, శేఖర్, కొండబాబు, జి. శ్రీను
పండు, చిన్న, బి. శ్రీను, ఎస్. లచ్చన్న
ఎ. రాజు, జె. శ్రీను, ఎ. నారాయణ
బంధుమిత్రులు కుటుంబసభ్యులు.

: పెద్దకర్మ : తేది. 01-11-2025 శనివారం
చిన్ని పేట గ్రామం, రాజుల తాళ్ళవలస, భీమునిపట్నం మండలం,
విశాఖపట్నం లో గల మా స్వగృహము నందు జరుగును.

# మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన 'సఖీ సురక్ష' హెల్త్ క్యాంపునకు విశేష స్పందన

**– 685 మంది ఎస్ హెచ్ జి సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు**



**నర్సీపట్నం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘంలో "మెప్మా" ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'సఖీ సురక్ష' హెల్త్ క్యాంపు విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి స్వయం సహాయక బృందాల సభ్యుల నుంచి విశేష స్పందన లభించింది. నర్సీపట్నం పాతమున్సిపల్ కార్యాలయం మరియు పెద్దబొడ్డేపల్లి మున్సిపల్ కార్యాలయాల్లో ఈ వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ హెల్త్ క్యాంపులో మొత్తం 685 మంది డ్వాక్రా సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా షుగర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, థైరాయిడ్, గుండె సంబంధిత సమస్యలతో పాటు, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ మరియు వివిధ రకాల రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. పరీక్షల నివేదికలను (టెస్ట్ రిపోర్ట్స్) వాట్సాప్ ద్వారా ప్రతి సభ్యురాలికి నేరుగా పంపించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పరీక్షల్లో ఏవైనా వ్యాధులు ఉన్నట్లు గుర్తిస్తే, వారిని హెల్త్ రిసోర్స్ పర్సన్ ల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చికిత్స కోసం వైద్యుల వద్దకు తీసుకువెళ్లి చెకప్ చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, 24వ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు పాల్గొన్నారు. సందర్భంగా మధు మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య భద్రత కోసం ఇటువంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, డ్వాక్రా మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సఖీ సురక్ష డాక్టర్ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా. జ్యోతి, మెప్మా నుండి ఏ ఓ ఆశాలత, ఇతర కౌన్సిలర్లు, సఖీ సురక్ష సిబ్బంది, మెప్మా సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవంపై విద్యార్థులకు ఆటల పోటీలు



**దేవరాపల్లి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలను ప్రకటించారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ఎస్ వి ఎస్ మేఘన (కాశీపురం), జి.వనజ (దేవరాపల్లి), ఎస్. వర్షిని (ఎం. అలమండ) విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నవంబర్ 3న మాడుగులలో నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఉషారాణి, ఉమా ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**అచ్చుతాపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** శుక్రవారం రామన్నపాలెం గ్రామ పంచాయతీలో తుఫాన్ తరవాత గ్రామ సర్పంచ్ ధర్మరెడ్డి డ్రీమ్స్ నాయుడు రామన్నపాలెం పంచాయతీ కార్యదర్శి కరణం నాగేశ్వరరావు కలిసి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు



చేపట్టారు రామన్నపాలెం పంచాయతీ వరద కారణంగా పేరుకుపోయిన చెత్తను శుక్రవారం పాచితికార్యం గురించే తొలగించడం జరిగింది.మొత్తం శుభ్రం చేయించి ప్రజలకు ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ సరోజినీ నాగమణి తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ

**నర్సీపట్నం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, టౌన్ సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో నర్సీపట్నంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి యూనిటీ ఫర్ రన్ ర్యాలీ చేపట్టారు. సీఐలు



మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవంగా ర్యాలీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఉమామహేశ్వరరావు, రాజారావు, రామారావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు..దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువ లేనివి

**– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న**

**నర్సీపట్నం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** భారత దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ చివరి శ్వాస వరకు దేశానికి . బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు ఇప్పటికీ ప్రజలు మరువ లేనివి అని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న అన్నారు.



నర్సీపట్నం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన స్వర్గీయ ఇందిరాగాంధీ 41వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందిరాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుబ్బన్న మాట్లాడుతూ, భారత ప్రధానిగా దేశంలో ఆమె అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజాభిమానాన్ని చురగొన్నారన్నారు. గరీబీ హటావో నినాదం నిరుపేదల్లో ఆత్మవిశ్వాసం కలిగించిందన్నారు. ముఖ్యంగా 20 సూత్రాల పథకం దేశవ్యాప్తంగా అందరి మన్ననలు పొందిందన్నారు. బ్యాంకుల జాతీయ కరణ, రాజాభరణాల రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. దేశంలోనే అత్యున్నత పురస్కారం "భారతరత్న" అందుకున్న తొలి మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. తీవ్రవాదం, మతతత్వ శక్తులపై అవిశ్రాంత పోరాటం చేశారని, దేశ సమగ్రత సమైక్యతల కోసం కృషి చేశారని, భారతదేశ చరిత్రలో ఇందిరాగాంధీ పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని సుబ్బన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నంగిన వెంకటరమణ, నాయకులు సిద్ద, ముత్యాల శివ, తలారి శివ, అధికారి చిన్నిలు, శేషు, చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# ముంపుకు గురైన ప్రాంతాలలో జంగిల్ క్లియరెన్స్



**మునగపాక, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల కారణంగా మునగపాక యాతపేట ఎస్సీ కాలనీ ముంపునకు గురవడంతో ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు సుందర విజయ్ కుమార్ ఆదేశాలతో ఎల్లమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు. ఈతపేట పరిసరి ప్రాంతాల్లో రోడ్లపైకి పంట కాలువ పొంగి నీరు రావడం వలన. రైతులు స్వచ్ఛందంగా జంగిల్ క్లీన్ చేయడం ద్వారా రోడ్లపై నీరు తగ్గింది. రోలుగడ్డ పొంగి కుమార్ పురం దగ్గర గండి కొట్టడం ద్వారా అక్కడ కూటమి నాయకులు విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ఆదేశాలతో తాసిల్దారు పి సత్యనారాయణ, తక్షణ చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కారం చేయడం జరిగింది . ఈ పనులు పరిరక్షణలో. దాసు పాత్రను మధుబాబు. . వరహాలు. ఆవ కాలువ చైర్మన్ ఆనంద్ సన్యాసినాయుడు. మునగపాక ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆడారి గణేష్. మొల్లేటి ఆనంద్. సూరిశెట్టి అప్పలనాయుడు. రాపేటి శ్రీను. ఓరుగంటి భాస్కరరావు. వేగి కాశి తదితరులు కూటమి నాయకులు సహాయక చర్యలు లో పాల్గొన్నారు

# ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా యూనిట్ రన్

**: కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు**

**కొయ్యూరు, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో లో శుక్రవారం ఉదయం ఏక్తా దివాస్ కార్యక్రమంలో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొయ్యూరు పోలీసు స్టేషన్ నుండి గుడ్లపల్లి జంక్షన్ వరకు యూనిట్ రన్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మంప ఎస్సై పి. కిషోర్ వర్మ, కొయ్యూరు ఎస్సై కె.



శంకరరావు , ఏ. పి. ఎస్. ఉద్యోగులు,పోలీస్ సిబ్బంది, మరియు ఏ. పి. టి. డబ్ల్యూ. జూనియర్ కాలేజీ, కాకరపాడు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన పంచాయతీ స్థలములో హెచ్చరిక బోర్డు పాతిన అధికారులు

**పాయకరావుపేట, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో పి.ఆర్ గెస్ట్ హౌస్ ఎదురుగా మెయిన్ రోడ్డును ఆనుకొని సర్వే నెంబర్ 132/2 బి లో వేసిన లేఔట్ లో పంచాయతీకి కేటాయించిన 520 గజాల స్థలం కబ్జాకి గురైనట్లు పట్టణానికి చెందిన దళిత నాయకుడు ఇంజరపు నరసింహమూర్తి (పిజిఆర్ఎస్) గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.దీంతో స్పందించిన పంచాయతీ అధికారులు శుక్రవారం కబ్జాకు గురైన పంచాయతీ స్థలాన్ని పరిశీలించి పంచాయతీ హెచ్చరిక బోర్డ్ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఈఓపిఆర్డి డేవిడ్ మాట్లాడుతూ పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైనట్టు గుర్తించి హెచ్చరిక బోర్డు పాతినట్లు తెలిపారు.1985 లో ఈ లేఔట్ వేశారని అయితే లేఔట్ కాపీలో పంచాయతీకి కేటాయించిన స్థలం క్లియర్ గా చూపించారని,పంచాయతీ తీర్మానం కూడా ఉందని కానీ అప్పట్లో పంచాయతీకి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయలేదని తెలిపారు.లేఔట్ లోని ప్లాట్ నెంబర్లు తికమక చేసి ఈ స్థలానికి ఆనుకొని ఉన్న పుంత రోడ్డును పంచాయతీ స్థలంగా చూపించి పంచాయతీకి కేటాయించిన అసలు స్థలాన్ని ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ జరిపినట్లు గుర్తించామని తెలిపారు.పంచాయతీకి కేటాయించిన స్థలాలు ఆక్రమించిన,క్రయ విక్రయాలు జరిపిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఈఓపిఆర్డి డేవిడ్ హెచ్చరించారు.



## బాధిత కుటుంబానికి నిత్యావసర సరకుల పంపిణీ చేసిన వైసిపి మండల అధ్యక్షుడు గణపతి



**దుంబ్రిగుడ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మొంథా తుపాను ప్రభావంతో కొర్రా పంచాయతీ పెదపాడు గ్రామానికి చెందిన గెమ్మెలి రాము అనే గిరిజనుడి పెంకుటిల్లు దెబ్బతింది. ఈ విషయాన్ని వైకాపా మండల ఉపాధ్యక్షుడు గణపతి ఎమ్మెల్యే మత్స్యలింగం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం, నిత్యావసర సరకులను అందేవిధంగా చర్యలు తీసుకున్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేసి ఉదారతను చాటుకున్నారు. వార్డు సభ్యులు నాయుడు, కామయ్య, మాజీ ఉప సర్పంచి కామేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలలో ప్రగడ పర్యటన



**మునగపాక, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మండలం లో మునగపాక గ్రామంలో సంతబయల, ఎస్సీ కాలనీ, యాత పేట వీధులలో వరద వలన పూర్తిగా మునిగిపోయిన పరిసరాలలో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజక తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు శుక్రవారంపర్యటించారు. ఈ సందర్భంగా బాధితతులతో మాట్లాడుతూ వరద బాధితులను పూర్తిగా ఆదుకుంటామని, అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని, ఏ ఒక్కరిని నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,, రాష్ట్ర గవర కార్పొరేషన్ భీమర శెట్టి శ్రీనివాసరావు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ దొక్కా నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, పిఏసిఎస్ చైర్మన్ విల్లూరి నర్సింగరావు, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు ఆడారి లక్ష్మణరావు, బిలా లక్ష్మణరావు, ఆడారు జగన్నాధరావు, కాండ్రేగుల వెంకటరమణ, కట్టుమూరి చిత్తేశ్వరరావు, బొడ్డపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ముంపు బాధితులకు బొడ్డేడ ప్రసాద్ ఉచిత అన్నదానం



**మునగపాక, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మండలం మునగపాక గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో ముంపునకు గురైన ఈతపేట, ఎస్సీకాలనీ,జగనన్న కాలనీ పూర్తిగా నీటి ముంపుకు గురైన కారణంగా బాధితులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ తమ సొంత నిధుల నుంచి భోజనం సదుపాయం కల్పించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు,కోనపల్లి రామ మోహన్ రావు, ఆడారి కాశిబాబు, విల్లూరి సత్రమ నాయుడు, కర్రీ కోటి,తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ఎమ్మెల్యే పర్యటన



శ్రీకాకుళం అక్టోబర్ 31 మేజర్ న్యూస్: శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ శుక్రవారం గార మండలం గార పంచాయతీ సిలగాం గ్రామంలో తుఫాను కారణంగా నష్టపోయిన వరి పొలాలను పరిశీలించారు. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో పాడైపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే రైతులు ఆధారపడవద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి నివేదిక అందజేస్తారని, ఆ మేరకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్న శాసనసభ్యులు బండారు



**వి మాడుగుల, మేజర్‌న్యూస్:** మండలంలో డి గొటివాడగ్రామంలో మొంథా తుఫాన్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యవసర వస్తువులు ను శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి డి గొటివాడ గ్రామంలో ఆరు కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం తహసిల్దార్ కే రమాదేవి డిప్యూటీ తహసిల్దార్ ఎం రాజా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు కింతలి పిఎసిఎస్ అధ్యక్షులు ఉందూరు దేముడు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ జనసేన మండల పార్టీ అధ్యక్షులు గట్టెడ్డి శివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు గ్రామ సర్పంచ్ గోకాడ అప్పలనాయుడు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు బొబ్బిలి సత్తిబాబు ప్రధాన కార్యదర్శి గుమ్మాల గోవిందు వీఆర్వో ఏ ఎర్రయ్య పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ విధిగా ఈక్రాప్ చేయించుకోవాలి

: ఏడి శ్రీదేవి

**రావికమతం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** రైతులందరూ తమ పంటలకు విధిగా ఈక్రాప్ చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీదేవి పిలుపునిచ్చారు. రిలయన్స్ ఫౌండేషన్ కార్పొరేషన్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ కార్యక్రమంలో భాగంగా మత్స్యవానిపాలెం గ్రామంలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో పాల్గొన్న అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ సాగు చేస్తున్న పంటలకు ప్రభుత్వం నుంచి మంజూరయ్యే సబ్సిడీ, నష్టపరిహారం, భీమా మంజూరుకు ఈ క్రాప్ తప్పనిసరి అన్నారు. కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజకుమార్ మాట్లాడుతూ తుఫాన్ వలన వరి మడులలో చేరిన నీటిని తొలగించాలని తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో వరి పైరుకు ఆకు ముడత తెగులు సోకే అవకాశం ఉందన్నారు. ఈ ఈ తెగులు సోకినట్టు గుర్తిస్తే కరోజెన్ 60 మిల్లీలీటర్ల మందును నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధులు తిరుమల రామచంద్ర పాల్గొన్నారు.



## రైవాడ జలాశయం గేట్లు మూసివేత

**దేవరాపల్లి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మూంథా తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైవాడ జలాశయానికి వరద నీరు పోటెత్తడంతో జలాశయం రెగ్యులేటింగ్ గేట్ల నుంచి శారద నదిలోకి వరద నీటిని జలాశయం అధికారులు విడుదల చేశారు. జలాశయం అత్యధిక నీటిమట్టం 114 మీటర్లు కాగా, 113.50 మీటర్లకు చేరడంతో వరద నీటిని భారీగా దిగువగు విడుదల చేశారు. మూంథా తుఫాన్ ఎవరికి ఎటువంటి ప్రమాదం, సంఘటనలు జరగకుండా మండల అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టారు. తుఫాన్ ప్రభావాన్ని ముందస్తు చర్యలుగా అధికారులు ప్రచారం చేయడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. దీంతో రైవాడ జలాశయం నుంచి విడుదలైన నీటిని జలాశయం అధికారులు శుక్రవారం నిలుపుదల చేశారు. తుఫాన్ కారణంగా జలాశయం డి ఈ ఆర్. సత్యం నాయుడు, జె ఈ ఈ కె. నాగేంద్ర. నందకిషోర్ ఇరిగేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు జలాశయం వద్ద పర్యవేక్షణ చేసి వరద నీటిని శారదా నదిలోకి విడుదల చేసేవారు.



## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**దేవరాపల్లి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మండల స్థాయి అధికారులు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గరిసింగి గ్రామంలోశుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ గొడుపు రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల టిడిపి అధ్యక్షులు పెద్దడ వెంకటరమణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దొగ్గ దేముడు నాయుడు, టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి శరకన సూర్యనారాయణ, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు గట్రాడ్డి కొండలరావు, తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, డిప్యూటీ తహసీల్దార్ టి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాహుబలి ది ఎపిక్ చిత్రం విడుదల వేడుకలు



**అనకాపల్లి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన బాహుబలి చిత్రం 2 భాగాలను కలిపి బాహుబలి ది ఎపిక్ గా ప్రపంచ వ్యాప్తంగా విడుదల అయిన సందర్భంగా అనకాపల్లి సత్య నారాయణ థియేటర్లో వేడుకలు శుక్రవారం అనకాపల్లి పట్టణ ప్రభాస్ ఫాన్స్ ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా విజయోత్సవ కేక్ ప్రభాస్ అభిమానుల కేరింతల నడుమ థియేటర్ అధినేత కొణతాల రామలింగ స్వామి కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా థియేటర్లో పనిచేసే స్టాఫ్ కు స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు జీవీఎల్ఎన్ రాజు, పట్టణ గౌరవ అధ్యక్షులు ఆళ్ల ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు కాండ్రేగుల జోగేంద్ర, ఆంధ్ర ప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు పి.చందు, థియేటర్ మేనేజర్ బుద్ధ శ్రీను, పట్టణ ప్రభాస్ ఫాన్స్ సెక్రెటరీ కొణతాల అరవింద్, దంతులూరి కళ్యాణ్ కుమార్, ఏజెంట్ సురేష్, ప్రభాస్ అభిమానులు ఆళ్ల ప్రసాద్, యు .అశోక్, భీమరశెట్టి నారి, బుద్ధ శివయ్య, మంగవరపు గణేష్, కార్తీక్, ఎస్వి నరేష్, కార్తీక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ సంక్రాంతికి విడుదల అయ్యే రాజా సాబ్ చిత్రం అన్ని భాషల్లో బాహుబలి చిత్రంలా మరొక సంచలనం సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులందరూ విధిగా ఈక్రాప్ చేయించుకోవాలి

**: ఏడి శ్రీదేవి**



**రావికమతం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** రైతులందరూ తమ పంటలకు విధిగా ఈక్రాప్ చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీదేవి పిలుపునిచ్చారు. రిలయన్స్ ఫౌండేషన్ కార్పొరేషన్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ కార్యక్రమంలో భాగంగా మత్సవానిపాలెం గ్రామంలో శు క్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో పాల్గొన్న అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ సాగు చేస్తున్న పంటలకు ప్రభుత్వం నుంచి మంజూరయ్యే సబ్సిడీ, నష్టపరిహారం, భీమా మంజూరుకు ఈ క్రాప్ తప్పనిసరి అన్నారు. కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజకుమార్ మాట్లాడుతూ తుఫాన్ వలన వరి మడులలో చేరిన నీటిని తొలగించాలని తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో వరి పైరుకు ఆకు ముడత తెగులు సోకే అవకాశం ఉందన్నారు. ఈ ఈ తెగులు సోకినట్టు గుర్తిస్తే కరోజెన్ 60 మిల్లీలీటర్ల మందును నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధులు తిరుమల రామచంద్ర పాల్గొన్నారు

# కొత్తకోట సిఐ ఆధ్వర్యంలో 4కె రన్




**రావికమతం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తకోటలో 4కె రన్ నిర్వహించారు. రాష్ట్రీయ ఏక్త దివాస్ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 200 మంది యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, సమగ్రత కాపాడేందుకు విశేషంగా కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టమన్నారు. స్వర్గీయ పటేల్ ఆశయాన్ని కొనసాగింపుకు ప్రతి యువకుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ రావికమతం ఎస్ఐ రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి నియోజకవర్గంలో దేవాలయాలకు చైర్మన్ అయిన నియామకం



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఓటమి నాయకులతో కలిసి ఐకమత్యంగా పనిచేయడంతో నియోజకవర్గంలో వివిధ దేవాలయాలకు చైర్మన్ లను నియమిస్తూ దేవాదాయ శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారంజనసేన పార్టీ లో నూతనంగా ఎంపికైన శ్రీ నూకంబిక అమ్మవారీ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పీలా నాగ శీను , మరియు పాలక మండల సభ్యులు, శ్రీ హిమగిరి సత్యనారాయణ దేవస్థాన చైర్మన్గా శ్రీ అప్పికొండ గణేష్ మరియు పాలకమండల సభ్యులు, శ్రీ సుంకరమెట్ట సత్యనారాయణ సూర్యనారాయణమూర్తి దేవస్థాన చైర్మన్ గా శ్రీ బొడ్డెడా మురళి మరియు పాలకమండల సభ్యులు, జగన్నాథ స్వామి దేవాలయ చైర్మన్ శ్రీ దాడి బుజ్జి మరియు పాలక మండల సభ్యులు, టెలికాం బోర్డు సభ్యులుగా బుద్ధ రాజేష్ లను జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి సాలువాలు కప్పి నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలుపుతూ, ఈ కూటమి ప్రభుత్వంలో అందరూ కలిసికట్టుగా అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించిన

**: హోం మంత్రి అనిత**



**అచ్యుతాపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ ఎస్పీ ఉన్నత అధికారులు. మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రవహిస్తున్న శారదా నది. రజాల సమీపంలో గండి పడ్డ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి అనిత.రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న మంత్రి. అధికారులకు పలు సూచినలు చేసిన మంత్రి అనిత. ఎన్డియే ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది. పంటనష్టంపై అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయానికి ఎన్డియే ప్రభుత్వం అధిక ప్రాదాన్యత ఇస్తుంది.ఎక్కడ ప్రాణనష్టం జరగకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకున్నాం...హోం మంత్రి అనిత. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు...

# అసిస్టెంట్ మేనేజర్ నరసింహారావు సేవలు మరువలేము

**- పదవీ విరమణ సభలో డిపిటివో ప్రవీణ**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** సంస్థలో ఉద్యోగిగా ఉంటూ నిరంతరం సంస్థ కోసమే పాటు పడే వారిలో తమ కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) రెడ్డి వెంకట సూర్య సుందర లక్ష్మి నరసింహారావు సేవలు మరువలేమని ఆయన పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభలో అనకాపల్లి జిల్లా డి పి టి ఓ వి ప్రవీణ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ కార్యాలయం సమీపంలో గల ఒక ఫంక్షన్ హాల్ లో అసిస్టెంట్ మేనేజర్ నరసింహారావు పదవీ విరమణ సన్మాన సత్కార సభను నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న డి పి టి ఓ ప్రవీణ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో ఉద్యోగిగా ఉంటూ ఆ సంస్థలో అందరితో కలుపుగోలుగా ఉంటూ సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ పై అధికారులు చెబుతున్న సూచనలు సలహాలను పాటిస్తూ ఉద్యోగం చేయడంలో నరసింహారావును మించిన వారు లేరని అన్నారు. తమ శాఖలో తమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన నరసింహారావు సేవలు రేపటి నుండి అందవని తాము చాలా బాధపడుతున్నామని అన్నారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా నరసింహారావు ఎక్కడ పనిచేసిన అందరి మన్నలు పొందుతూ నేడు ఉద్యోగ విరమణ చేయడంతో వారి కుటుంబానికి ఇప్పటికైనా దగ్గరగా ఉంటారని తామంతా ఆనంద పడుతున్నామనిఅన్నారు .తమ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎక్కువ కాలం ఉద్యోగ బాధ్యతలతోనే ఉంటారని కుటుంబ సభ్యులతో సరదాగా కలిసి ఉండే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని అందరూ అంటూ ఉంటారని పదవి విరమణ చేసిన ఉద్యోగులు కుటుంబాలతో కలిసి ఉండాలని తమంత కోరుకుంటున్నామని అన్నారు. నరసింహారావు తో పాటు పనిచేసిన వివిధ ప్రాంతాల ఉద్యోగులు అధికారులు పదవీ విరమణ సన్మాన సభకు హాజరై ఆయనతో చేసిన పనులను గుర్తు చేసుకున్నారు. అనంతరం డిపిడిఓ ప్రవీణ తోటి అధికారులు నరసింహారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిపో మేనేజర్ హనుమశ్రీ, పర్సనల్ ఆఫీసర్ తిరుపతి తో పాటు పలువురు ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



**చింతపల్లి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మినుముల శ్రీనివాస పాత్రుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస పాత్రుడు మాట్లాడుతూ భారతదేశాన్ని సమైక్యంగా ఉంచడంలో పటేల్ చేసిన కృషిని గూర్చి వివరించారు అదే క్రమంలో స్వదేశీ సంస్థానాల విలీనాన్ని చాకచక్యంగా నిర్వహించడంలో పటేల్ కృషిని వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ వి రమణ, డాక్టర్ డి కెజియ, కే సంతోషి, రవీంద్ర నాయక్, జగదీష్ బాబు, నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పెదిరెడ్ల సతీష్, ఈశ్వర రావు, రవీంద్ర, పూర్ణ, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్

**- రూల్స్ అతిక్రమించిన బస్సులు సీజ్**

**- మరికొన్నింటికి జరిమానా విధింపు**

**- ప్రమాదాల నివారణకు రోడ్డెక్కిన అధికారులు**

**- నిబంధనలు పాటించాల్సిందే!**

**- డీటీఓ మనోహర్**



**అనకాపల్లి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ప్రైవేటు ట్రావెల్ బస్సులు రోడ్డు ఎక్కితే పూర్తి ఫిట్నెస్ తో రవాణాశాఖ నిబంధనలు పాటించాల్సిందేనని జిల్లా రవాణాశాఖ అధికారి జీ.మవోహర్ అన్నారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఇటీవల కర్నూలు వద్ద జరిగిన బస్సు ప్రమాదం దృష్ట్యా వరుస రోడ్డు చెకింగులకు కమీషనర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు ప్రైవేట్ ట్రావెల్స్ పై ప్రతిరోజూ చెకింగులు నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం ఒక్కరోజు నాలుగు బస్సులను సీజ్ చేశామని, మరో నాలుగు బస్సులకు జరిమాన విధించామన్నారు. అలాగే గడచిన 15 రోజుల్లో 13 బస్సులు సీజ్ చేశామని, గడచిన మూడు నెలలుగా కేసులు నమోదు చేస్తున్నామని టాక్స్ పే చేయని వాహనాలు 19, అధిక ప్రయాణికుల లోడ్ తో 7 వాహనాలు, అగ్నిమాపక భద్రతలు పాటించనివి 74, అనధికారిక వాహన మార్పులు చేసినవి 19, పాసింజర్ లిస్టు నిర్వహించని కారణంగా 23, అక్రమంగా వస్తువులు రవాణా చేసినందుకు 25, ఎనిమిది గంటల కన్నా ఎక్కువగా డ్రైవింగ్ చేసినందుకు 3, లైసెన్సు లేకుండా డ్రైవింగ్ చేసినందుకు 7, పొల్యూషన్ సర్టిఫికేట్ లేని 11, పర్మిట్స్ లేనివి 23, మిగిలిన నిబంధనలు పాటించనివి 94 వాహనాలు మొత్తం 305 బస్సులపై జరిమానాలు విధించామని అన్నారు. ప్రతిరోజూ రవాణాశాఖ అధికారులు వాహన తనిఖీలు నిర్వహిస్తారని వాహన పత్రాలు కలిగి ఉండాలని, ఇతర నిబంధనలు పాటించాల్సిందేనని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# స్కానింగ్ సెంటర్లు సందర్శించే ముందు తెలియజేయాలి

**- నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**- ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష ఆదేశం**



**శ్రీకాకుళం,అక్టోబరు 31, మేజర్‌న్యూస్:** స్కానింగ్ సెంటర్లు సందర్శించే ముందు తెలియజేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష ఆదేశించారు. స్కానింగ్ సెంటర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన పిసిపిఎన్డీటిసి (గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలు) డివిజన్ స్థాయి సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ల సందర్శించే ముందు తెలియజేస్తే కమిటీ సభ్యులు, తహసీల్దార్ వస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించే టప్పుడు పత్రికలకు తెలియజేయాలని ఆదేశించారు. లింగానిర్ధరణ నిరోధక చట్టం పై థియేటర్లలో స్లైడ్స్ వేయాలన్నారు. నిబంధనలు పాటించని స్కానింగ్ సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టం పై స్కానింగ్ కేంద్రాల్లో డిస్‌ప్లే చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని స్కానింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ, రికార్డులు వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు అదనపు డిఎంహెచ్ఓ, డిటిసిఓ డా. టి. శ్రీకాంత్, సభ్యులు జిజిహెచ్ గైనకాలజిస్ట్ పి. స్వర్ణలత, జిజిహెచ్ పిడియాట్రిషన్ డాక్టర్ విద్యాసాగర్, రేడియాలజిస్ట్ డాక్టర్ రాజేష్ కుమార్ ప్రధాన్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. సరళ కుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహిని, విజయలక్ష్మి, సోషల్ వర్కర్స్, నరసింహామూర్తి, లక్ష్మి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ పటేల్



**శ్రీకాకుళం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** దేశ ఏకతా, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎప్పటికీ స్ఫూర్తి ప్రదాతలు అని శ్రీకాకుళం.. ఎచ్చెర్ల శాసన సభ్యులు గొండు శంకర్.. ఎన్. ఈశ్వరరావులు అన్నారు.. భారత ఐక్యతదూత, లౌహ పురుషుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ ను ముందుగా నగరంలో సూర్యమహల్ జంక్షన్ వద్ద ప్రారంభించారు.. సూర్యమహల్ జంక్షన్ నుంచి ఏడు రోడ్ల కూడలి మీదుగా అంబేద్కర్ ఆడిటోరియంకు చేరుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే లు మాట్లాడుతూ... జాతీయ ఐక్యతా యాత్ర ద్వారా భారతదేశ ఐక్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కు దక్కుతుందని అన్నారు... సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ముందుగా పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని.. ఎన్నో విభిన్న రాజ్యాలను ఒకే భారతదేశంగా ఏకం చేయడం ఆయన చరిత్రాత్మక కృషికి నిదర్శనమని .. ఆయన ధైర్యం, దూరదృష్టి, అచంచల నిబద్ధత ప్రతి భారతీయునికి ఆదర్శం అని అన్నారు. నేటి యువత సర్దార్ పటేల్ దేశభక్తిని, క్రమశిక్షణను, సేవాభావాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. భారత ఐక్యతను కాపాడే కర్తవ్యాన్ని గుర్తు చేసుకునే రోజు ఇది అని అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రజని అన్నారు.. దేశ నిర్మాణానికి ఆయన చేసిన త్యాగాలు, నిర్ణయాలు నేటికీ భారత పరిపాలనలో మార్గదర్శకంగా నిలుస్తున్నాయని గుర్తుచేశారు. పటేల్ స్ఫూర్తితో దేశం మరింత బలంగా, ఐక్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, మేరా యువ భారత్ కన్వీనర్ కె. వెంకట్ ఉజ్వల.. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వర రావు.. తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాలలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



**నరసన్నపేట, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** దేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం పురస్కరించుకుని నరసన్నపేట పట్టణంలోని గీతాంజలి పాఠశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఆర్ . శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు మనిషి పటేల్ జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని, దేశ ఐక్యతకు ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు మరువలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాఠశాల గౌరవ అధ్యక్షులు కె.వి. శివప్రసాద్, ప్రిన్సిపాల్ కె. కోటి బాబు, మేనేజ్మెంట్ సభ్యులు ఎ. మల్లికార్జున శాస్త్రి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ హెడ్ కానిస్టేబుల్ కు ఎస్పీ సన్మానం



**శ్రీకాకుళం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** దీర్ఘకాలం పాటు జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, రిటైర్మెంట్ పొందిన హెడ్ కానిస్టేబుల్ బొడ్డు శ్రీనివాసరావును జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సేవ అనేది సమాజ భద్రత కోసం నిరంతర పోరాటం అని, రిటైరైన సిబ్బంది చేసిన కృషి, నిబద్ధత,క్రమశిక్షణతో చేసిన సేవలు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ గుర్తిస్తాయని హెడ్ కానిస్టేబుల్ సేవలను జిల్లా ఎస్పీ కొనియాడారు.హెడ్ కానిస్టేబుల్ సేవలను గుర్తించి ఆయనకు ప్రశంసా పత్రం, జ్ఞాపికను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ,ఆర్ఐ కృష్ణ ప్రసాద్,పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ కృష్ణ నాయుడు,ట్రెజరర్ భుజంగరావు,సభ్యులు జగదంబ పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో ఎగురుతున్న డ్రోన్లపై చర్యలేవి?

**- ఆదివాసీ గిరిజన సంఘం-హైడ్రో పవర్ ప్రాజెక్టు పోరాట వ్యతిరేక కమిటీ సూటి ప్రశ్న**




**అరకులోయ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకులోయ, అనంతగిరి,హుకుంపేట మండల పరిధిలోగల లోతేరు, వేంగడ,మజ్జివలస,పట్టాం ప్రాంతాల్లో రాత్రుళ్ళు డ్రోన్ల కలకలం ఆదివాసులకు భయాందోళన కలిగిస్తుందని హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ,ఆదివాసీ గిరిజన సంఘం పేర్కొన్నాయి. గిరిజన ప్రాంతాల్లో రాత్రుళ్ళు ఎగురుతున్న డ్రోన్లపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్,జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దర్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం, హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్ చేశాయి. స్థానిక ఆదివాసీ గిరిజన సంఘ కార్యాలయ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ అరకులోయ మండలంలోని తోదంబువలస,లండిగుడ, అనంతగిరి మండలానికి చెందిన వేంగడ,మెట్టపాడు గాఫ్యవలస,గోమంగిపాడు దాళిమ్మపుట్టు కొత్తవలస, వాలసి,హుకుంపేట మండలంలోని మజ్జివలస, కుసుమవలస,పట్టాం పరిసరాల్లో బుధ,గురు వారాల్లో రాత్రుళ్ళు విచ్చలవిడిగా డ్రోన్లు ఎగురుతున్నాయన్నారు. గిరిజన గ్రామాల్లో రాత్రిపూట ఎగురుతున్న డ్రోన్లకు సంబంధించిన సంఘటనపై పాడేరు డీఎస్పీకి ఆధారాలతో ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.ఒకపక్క జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ డ్రోన్లు ఎగరేస్తున్న అనుమానిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నప్పటికీ, ఆచరణలో మాత్రం ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన వాపోయారు. డ్రోన్లను నవయుగ కంపెనీలకు చెందిన అనుమానిత వ్యక్తులు ఎగరేస్తున్నట్టు తెలిసి అనుమానితులపై ఫిర్యాదు చేసిన మేరకు వెంటనే ఆ వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ నేటికీ పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటో అంతుచిక్కడం లేదని ఆయన చెప్పారు. నవయుగ కంపెనీ వ్యక్తులు డ్రోన్లతో హైడ్రో పవర్ ప్రాజెక్టుపై సర్వేలు చేస్తే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.మా అడవులు, భూములు,పంటపొలాలు, కాఫీ,మిరియాల తోటల జోలికొస్తే తరిమి తరిమి కొడతామని ఆయన హెచ్చరించారు.హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని,ఆదివాసులకు జలసమాధి చేసే ప్రయత్నం జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులు వీడనాడి ఆదివాసీల పక్షాన నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కలెక్టర్,ఎస్పీ డ్రోన్లు ఎగరేస్తూ ఆదివాసులకు భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడుతామని పొద్దు.బాలదేవ్ హెచ్చరించారు.విలేకరులసమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జి. బుజ్జిబాబు,రాము, కిల్లో. బుజ్జిబాబు,హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ బస్కి కన్వీనర్ బురిడి. దశరథ్,జిల్లా కో కన్వీనర్లు జగన్నాథం,మగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవరం పిసా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**- గొందిపాకల ఎంపీటీసీ సభ్యుడు మోహన్ రావు**



**చింతపల్లి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** గొందిపాకల పంచాయతీ ఎర్రవరం రెవెన్యూ గ్రామ పిసా కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగిందని గొందిపాకల ఎంపీటీసీ సభ్యుడు తాంబేలి మోహన్ రావు అన్నారు. ఈ ఎన్నికలో పీసా కమిటీ ఉపాధ్యక్షునిగా కిలో రమేష్, పీసా కమిటీ కార్యదర్శిగా కొర్ర కొండబాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పీఎస్ఆర్ కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శులు రమేష్, కొండబాబులు మాట్లాడు తూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కుల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

# 2కె రన్ను చేస్తున్న పోలీసులు ప్రజా పరిరక్షణయే పోలీసుల లక్ష్యం



**దుంబ్రిగుడ, అక్టోబర్ 31, మేజర్ న్యూస్:** ప్రజా పరిరక్షణయే పోలీసుల లక్ష్యమని ఎస్సై పాపినాయుడు అన్నారు. పోలీసు అమరవీరుల స్మరించుకుంటూ స్థానిక స్టేషన్ సిబ్బంది 2కె రన్ చేశారు. సమాజ పరిరక్షణ, ప్రజాస్వామ్యం కోసం నిరంతరం పోరాటం చేసిన పోలీసుల త్యాగం మరువలేవమన్నారు. సమాజ పరిరక్షణకు పోలీసుశాఖ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. పోలీసు సిబ్బంది నిర్వహించారు.

## 18 లక్షల కోట్ల వ్యాపారానికి చేరుకున్న కెనరా బ్యాంక్



**నరసన్నపేట, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** భారతదేశ మొత్తం మీద కెనరా బ్యాంక్ లావాదేవీలు మొత్తం అక్టోబర్ 31 నాటికి 18 లక్షల కోట్ల వ్యాపారం పూర్తి చేసుకున్న సందర్భంగా, గడిచిన మూడు నెలల్లో 4వేల 777 కోట్లు నికర లాభం ఆర్జించినందున సందర్భంగా శుక్రవారం నరసన్నపేట కెనరా బ్యాంక్ బ్రాంచ్లో నేతింటి.విశ్వేశ్వరరావు చే కేకు కట్ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది కష్టమర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని వినతి

**దుంబ్రిగుడ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** కొర్రా పంచాయతీ పరిధి గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించి పంచాయతీ కార్యదర్శిను నియమించాలని ఆ పంచాయతీ ఉప సర్పంచ్ మాలిక్ ఎంపీడీఓ ప్రేమ్ సాగర్ దృష్టికి తీసుకెళ్లి విన్నవించారు. ఉపాధ్యాయినిగా ఎంపికై పంచాయతీ కార్యదర్శి వెళ్లిపోవడం జరిగిందన్నారు. పంచాయతీలో జరిగే అభివృద్ధి పనులు మందగించలని ఆయన దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎంపీడీఓ కితలంగి పంచాయతీ కార్యదర్శికి అదనపు బాధ్యతలు అప్పగించామని తెలిపారని ఆయన పేర్కొన్నారు.



## మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు ఉచిత సరుకులు పంపిణీ చేసిన తహసిల్దార్

**అనంతగిరి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ వలన పునరావాసం కేంద్రంలో ఉన్నటువంటి, కొత్తూరు పంచాయతీ పరిసర గ్రామ ప్రజలకు,ఈరోజు అనంతగిరి మండల కొత్తూరు గ్రామంలో సర్పంచ్ సీతయ్య ఆధ్వర్యంలో,తహసిల్దార్ ఎం వీరభద్ర చారి సుమారు పదముడు కుటుంబాలకు వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకొని ఉచిత సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా వల్ల బాయ్ పటేల్ జయంతి

**లక్క వరపు కోట, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మండలం లోని జమ్మదేవి పేట గ్రామ కేంద్రం గా నడపడుతున్న మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాల లో శుక్రవారం స్వతంత్ర సమర యోధుడు ఐరన్ మాన్ అఫ్ ఇండియా గా పిలువ బడిన సర్దార్ వల్ల బాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వల్ల బాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు దేశ సమగ్రతను కాపాడటం కోసం దృఢంగా నిలబడి కష్ట సమయం లో సమైక్యత ను కాపాడటానికి అహర్నిశలు కృషి చేశారు అని ఈ యన దేశం కోసం చేసిన కృషి మరువ లేనిది అన్నారు.



## మీ మూలధనం మీ హక్కు.. ప్రచార చిత్రం ఆవిష్కరణ



**శ్రీకాకుళం, అక్టోబరు 31, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవలు విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 త్రైమాసికానికి మీ మూలధనం మీ హక్కు అనే ప్రత్యేక ప్రచార కార్యక్రమం యొక్క ప్రచార చిత్రాన్ని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ చేతుల మీదగా ఆవిష్కరించబడింది ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వరరావు, పిడి డిఆర్డిఏ కిరణ్ కుమార్ , బీసీ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి , డ్వామా పిడి సుధాకర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ పైడి రాజా పాల్గొన్నారు . ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం జిల్లాలో డెఫ్ రూపంలో ఉన్న 87. 13 కోట్ల ప్రజాధనం వారికి సంబంధించిన వారికి చెందేలా చేసి తద్వారా జిల్లాలో మొత్తం 4,21,94 4 ఈ తరహా ఖాతాలు కలిగిన లబ్ధిదారులకు మేలు చేకూరాలా చేయడం ,అలానే భీమా సంస్థల్లో ఉన్న ఇటువంటి నిద్ర ఖాతాలను వారికి అందేలా చెయ్యడం అని లిడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ రావు తెలిపారు దీనికోసం. నవంబర్ 1 రేపు బ్యాంకర్లు సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకులలో ఈ కార్యక్రమాన్ని డిసెంబర్ వరకు జరిగేలా చూసి అందరికీ అవగాహన కలిగేలా చేయడం కోసం కృషి చేస్తున్నాం అని తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న అన్ని బ్యాంకుల జిల్లా స్థాయి అధికారులు నియంత్రణ అధికారులు ప్రధాన బీమా సంస్థలు మ్యూచువల్ ఫండ్ మరియు పెన్షన్ ఫండ్ విభాగాల ప్రతినిధులు పాల్గొంటారు. ఈ శిబిరాల సందర్భంగా బ్యాంకులు, బీమా సంస్థలు స్టాల్స్ ఏర్పాటు చేసి ఖాతాదారులకు నిద్ర ఖాతాలు క్లెయిమ్ చేయని డిపాజిట్లు, వాటిని తిరిగి పొందే విధానం గురించి సమాచారాన్ని అందిస్తాయి అలాగే భారత ప్రభుత్వం మార్గ దర్శకాల ప్రకారం షార్ట్ ఫిలిం ప్రదర్శన ద్వారా ఆర్థిక అవగాహన

## అనుచిత ప్రవర్తనకు అడ్డుకట్ట ప్రతి మహిళ తెలుసుకోవాలి

: కె. హరిబాబు

**శ్రీకాకుళం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు పని ప్రదేశంలో భద్రత కల్పించడం అత్యవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు అన్నారు. నేడు పురుషులతో సమానంగా మహిళలు ఉద్యోగాలు చేస్తుండగా, వారికి భద్రత కల్పించే లక్ష్యంతోనే భారత ప్రభుత్వం పోష్ (లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కారం) చట్టం-2013ను తెచ్చిందని ఆయన వివరించారు. డీఎల్ఎస్ఎ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనుచితంగా తాకడం, శారీరకంగా అసౌకర్యాన్ని కలిగించడం, లైంగిక వ్యాఖ్యలు చేయడం లేదా అశ్లీల కంటెంట్‌ను పంచుకోవడం వంటివన్నీ ఈ చట్టం పరిధిలోకి వస్తాయని తెలిపారు. ఈ చట్టం ప్రకారం, బాధితులు ఎలాంటి భయం లేకుండా ఫిర్యాదు చేయవచ్చు. చాలా మంది మహిళలు భయం, గౌరవానికి భంగం వాటిల్లుతుందనే ఆలోచనతో వేధింపులను మౌనంగా భరిస్తుంటారు. అలాంటి వారి కోసమే ఈ చట్టం ఫిర్యాదుల విధానాన్ని సులభతరం చేసిందని, పోలీసు స్టేషన్‌కు వెళ్లాల్సిన పని లేకుండా కార్యాలయాల్లోనే అంతర్గత కమిటీలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంస్థ తమ కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని, ఇందులో కనీసం సగం మంది మహిళలు ఉండాలని చట్టం నిర్దేశిస్తోందని తెలిపారు. వేధింపులు ఎదుర్కొన్న 90 రోజుల్లోపు బాధితులు ఆఫీసు కమిటీలో లేదా నేరుగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యాలయ కమిటీ తన విచారణ నివేదికను పది రోజుల్లో సంస్థకు అందించాలి. నిందితులు దోషిగా తేలితే, కంపెనీ వారిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ దినేష్, న్యాయవాది ఇందిరా ప్రసాద్ పాల్గొన్నారు.



## కొత్తూరు మండలంలో బీజేపీ బలోపేతంగా పనిచేయండి

– భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం పిలుపు




**కొత్తూరు, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతీ సభ్యులు పనిచేయాలని జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పిలుపు నిచ్చారు. మండలం కేంద్రంలో మండలం పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిరిపురం ఈ విధంగా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం ద్వారా మండలకమిటీ సభ్యులు తప్పకుండ స్వదేశీ వస్తువులు వినియోగించాలని,మండలంలో తప్ప కుండా స్వదేశీ వస్తువులు వినియోగం పై విస్తృత ప్రచారం చేయాలని మండలకమిటీ సభ్యులు చేత ప్రమాణం చేయించారు.ఈ మధ్యన హ్యూమన్ రైట్ కమిషన్ జాతీయ వైస్ ప్రసిడెంట్ గా ఎన్నికైన జాన్ కటారిని జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు దుస్సాలువతో కప్పి సన్మానించారు. జాన్ కటారీ బీజేపీ సీనియర్ కార్యకర్త కావడం పట్ల ఆయన్ని సిరిపురం అభినందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పూర్వపు కార్యదర్శి వలు రౌతు ప్రసాదరాసావు,జిల్లా కార్యవర్గ సభ్యులు చోడవరపు నరసింహమూర్తి, మండలఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బూరాడ భాస్కరరావు, కొంచాద ఇల్లం నాయుడు, మండల కమిటీ సభ్యులు, క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు. మండల కమిటీ ని జిల్లా అధ్యక్షులు సిరిపురం సమక్షంలో ప్రకటించారు.అధ్యక్షులు గా బూరాడ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శులుగా కొంచాడ ఇల్లం నాయుడు,చల్లఈశ్వర్,ఉపాధ్యక్షులు గా తోయిక ఆనంద్,వై తులసీ , కె కుమారస్వామి, పి నారాయణరావు, కోల్ల త్రినాద్,ఉక్కట్ల సత్య, కార్యదర్శులుగా ఉపేంద్ర, తవిటినాయుడు, పి నవీన, యం ప్రవీణ, కోశాధికారిగా టంకాల వేణుగోపాల్, ఎన్నికయ్యారు.

## గోమంగి పంచాయితీ అభివృద్ధికి రాజులేని పోరాటం చేయాలి

– పిసా గ్రామసభలో చర్చలు



**పెదబయలు, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** గోమంగి పంచాయితీ అభివృద్ధికి రాజులేని పోరాటం చేయాలని పెస కమిటీ రచ్చబండ గ్రామ సభలో తీర్మానం చేశారు. శుక్రవారం పంచాయతీ కేంద్రంలో ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, గల్లేలు కొండబాబు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కూడా, రాధాకృష్ణ, సునీల్, మాట్లాడుతూ : పంచాయతీ అభివృద్ధికి, అందరూ సమిష్టిగా రాజీలేని పోరాటం చేసి పంచాయతీ సమస్యలు దశలవారీగా పరిష్కారం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. త్రాగునీరు, సాగునీరు, విద్యుత్, రోడ్లు, సమస్యలు అనేకమున్నాయని వాటిని పరిష్కారం కొరకు అధికారుల కు ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కారం జరిగేలా చూడాలని కోరారు. అదేవిధంగా యువత చెడు వైపు వెళ్లకుండా ప్రతి గ్రామంలో అవగాహన పరచాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపాధ్యక్షులు కార్యదర్శులు గోమంగి జ్ఞాన సుందర్, గుల్లెల సింహాద్రి,కె అప్పలనాయుడు, కుమ్మరి వెంకటరావు, కారుగుండ మత్స్యరాజు, శ్రీదేవి అనిల్ కుమార్, కొర్ర మన్మధరావు, కే బుజ్జి బాబు, కొర్ర బాబురావు, గోమంగి గ్రామ పెద్దలు కొమ్మ బాలరాజు, కుంబిడి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం పట్ల చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ

### – సఖి సురక్ష ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మహిళల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సఖి సురక్ష కార్యక్రమాన్ని పార్వతీపురంలోని విజయలక్ష్మీ కళ్యాణమండపంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెప్మా ఆద్వర్యంలో డ్వాక్రా మహిళలకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలను ఉచితంగా చేయడం ప్రశంసనీయమన్నారు. మహిళల ఆరోగ్యపరిరక్షణతో పాటు వారి ఆర్థిక ప్రగతికి చంద్రబాబు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని వెల్లడించారు. ప్రజల కోసం ఆలోచించే నాయకత్వలక్షణాలు చంద్రబాబు సొంతమని పేర్కొన్నారు. సఖిసురక్ష కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, డాక్టర్స్, టిడిపి నాయకులు,కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

### – పటేల్ కు నివాళులు అర్పించిన కలెక్టర్, ఎస్పీ, జేసీ



**పార్వతీపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** భారత దేశ మాజీ ఉప ప్రధాని, మాజీ కేంద్ర హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు శుక్రవారం కలెక్టరేట్లో ఘనంగా జరిగాయి. . జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. మాధవ్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి హెూం శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని కొనియాడారు. నేడు ఆయన 149వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జయంతి వేడుకలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఏకీకృత భారతదేశాన్ని రూపొందించే పనికి పటేల్ నాయకత్వం వహించారని, దాదాపు 565 స్వయం పాలక రాచరిక రాష్ట్రాలను 1947 భారత స్వాతంత్ర్య చట్టం ద్వారా విలీనం చేసేందుకు ఒప్పించిన ఘనత ఆయనదని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ భాగస్వామ్యమై పటేల్ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## పోలీసు సంస్మరణ వారోత్సవాలలో ఓపెన్ హౌస్ నిర్వహించిన పాలెం పోలీసులు



**మధురవాడ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** అక్టోబర్ 21 నుండి 31 వరకు జరుపుకునే పోలీసు సంస్మరణ వారోత్సవాలలో ఓపెన్ హౌస్ కార్యక్రమం పీఎంపాలెం పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం సిటీ నార్త్ సబ్ డివిజన్ పరిధిలో గల పీఎం పాలెం పోలీసులు శుక్రవారం, పీఎంపాలెం పోలీస్ ఆవరణంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోలీసు ఆయుధాలు, పరికరాలు, సాంకేతిక పరికరాలు విద్యార్థులకు స్వయంగా వివరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల వివిధ పాఠశాల నుండి సుమారు 150 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో అందరూ పని చేయాలి..

### – పెందుర్తి సీఐ సతీష్ కుమార్



( పెందుర్తి : మేజర్ న్యూస్)



విశాఖ డిఫెన్స్ కాలేజీ విద్యార్థులతో కలిసి, "రాష్ట్రీయ ఏకతా దివస్ - 2025" (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా"ఆయన సేవా స్ఫూర్తి - దేశ ఐక్యతకు నాంది" అనే నినాదంతో రన్ ఫార్ యూనిట్ కార్యక్రమాన్ని పెందుర్తి పోలీసులు నిర్వహించారు. చిన్నముషవాడ జంక్షన్ నుండి పెందుర్తి వరకు సీఐ సతీష్ అద్వర్యం విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ –"సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారు భారత స్వతంత్రం తర్వాత దేశంలోని 562 సంస్థానాలను ఏకం చేసి, దేశ ఐక్యతకు పునాది వేశారన్నారు.ఆయన కృషితోనే నేటి ఆఖండ భారత దేశం ఏర్పడిందని తెలిపారు.దేశ రక్షణ, ఐక్యత కోసం తీసుకున్న ఆయన దృఢ నిర్ణయాల కారణంగా 'ఉక్కు మనిషి'గా ఆయనకు గౌరవం లభించిందని కొనియాడారు.పటేల్ జయంతి ని జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవడం ప్రతి భారతీయునికి గర్వకారణం" అని అన్నారు.అనంతరం సీఐ కె.వి సతీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, దేశ ఐక్యతకు సుమారు 50 మంది పోలీసు సిబ్బంది తో ప్రతిజ్ఞ చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో మొక్కలు నాటారు.

# యుపిఎస్సి పరీక్షల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

### – జేసీ కె.మయూర్ అశోక్ అధికారుల తో సమీక్ష
### – పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు



**విశాఖ సిటీ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లాలో నవంబర్ 2వ తేదీన జరగబోయే యుపిఎస్సి ( యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) పరీక్షల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 2 నుంచి జిల్లాలో నిర్వహించబోయే యుపిఎస్సి పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 3268 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. 7 సెంటర్లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జనరల్ ఆటిట్యూడ్ టెస్ట్ పరీక్ష ఉదయం 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు, ఆయుర్వేద టెస్ట్ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఆయా సెంటర్లకు ముందుగా చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, మెడికల్, జీవీఎంసీ, పోలీసు శాఖలు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. ముగ్గురు రూట్ అధికారులను, 7 సెంటర్లకు ఏడుగురు తనిఖీ అధికారులను నియమించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.

# రైతులను దెబ్బ తీసిన "మొంథా"

- పంట చేతికొచ్చే సమయంలో నేలమట్టమైన వరి
- పలు గ్రామాల్లో ఇంకా నీటి ముంపులో వరి పంట
- తీరిగ్గా వ్యవసాయ అధికారులు నివేదికలు తయారు
- అటువంటప్పుడు రైతులకు పరిహారం ఎలా అందుతుంది
- నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**గరుగుబిల్లి, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మరికొద్ది రోజుల్లో వరి పంటలు చేతికొస్తుందనే సమయంలో దూసుకొచ్చిన ముందా తుఫాన్ రైతులను కోలుకోలేని దెబ్బతీసింది.మెంథా తుఫాను రైతులకు తీవ్ర కష్ట%శీ% మరియు నష్టాలను మిగిల్చింది.పలు గ్రామాల్లో తుఫాన్ కారణంగా వీచిన గాలులకు నేలమట్టమైన, నీటి ముంపులో ఉన్న వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారులు తక్షణ నివేదికలు తయారు చేయకుండా తీరిగ్గా నివేదికలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపిస్తే రైతులకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. చేతికందుతాయని అనుకున్న సమయంలో మెందా తుఫాన్ కారణంగా పలు రైతులకు చెందిన వరి పంటలు నేలమట్టమయ్యాయి. దీంతో ఈఏడాది వరి పంట దిగుబడి ప్రశ్నార్థకమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన మెంతా తుఫాను కర్షకులకు కష్టాన్ని, నష్టాన్ని మిగిల్చి వెళ్ళింది.వర్షాలతో పాటు గాలులు వేయడంతో పలు గ్రామాల్లోని వరి పంటలు నేలమట్టం కాగా మరికొన్ని గ్రామాల్లో కోసిన వరి పంట నీటి ముంపులో ఉన్నాయని రైతులు తెలిపారు.పంట దశకు వచ్చిన వరి పంట నీటి ముంపులో ఉండడంతో ఎందుకు పనికిరాకుండా పోతుందని ఆయా గ్రామాలకు చెందిన అన్నదాత లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రావుపల్లి గ్రామంలో దేసూరి గెడ్డ వరద ఉధృతికి దాదాపు రెండు వందల ఎకరాలు పైబడి ఇంకా వరి పంటలు నీటి ముంపులోనే ఉన్నాయి.దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) తెలిపారు.ప్రస్తుతం పంట దశలో ఉన్న వరి పంట నీటి ముంపులో ఉండడంతో ఎందుకు పనికి రాకుండా పోతుందని రైతులు పేర్కొంటున్నారు.గరుగుబిల్లి, హిక్కింవలస తదితర గ్రామాల్లో పలువురు రైతులకు చెందిన వరి పంటలు నేల మట్టమవ డంతోపాటు నీటిముంపులో ఉన్నా యి.ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి పండించిన వరి పంట నేల మట్టమవ డంతో ఈఏడాది దిగుబడి అంతంత మాత్రమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈమేరకు ప్రభుత్వం పట్టించుకుని పంట నష్టాలకు గురైన రైతులకు పరిహారం అందించాలని కోరుతున్నారు.

# అద్భుతం... మాయా ప్రపంచం

## - బీచ్ రోడ్ లో మాయా వరల్డ్ ను ప్రారంభించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, అక్టోబర్ 31, మేజర్ న్యూస్:** విశాఖ సాగర తీరంలో టీయూ 142 ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మాయా వరల్డ్ ను వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ప్రారంభించారు. శుక్రవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాయా వరల్డ్ ను సందర్శించిన తర్వాత ఆయన మాట్లాడుతూ ఈ మాయా వరల్డ్ దేశంలోనే మొదటిసారిగా విశాఖలో ఏర్పాటు చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ ప్రాంగణంలో మాయా వరల్డ్ నగర వాసులతో పాటు పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా ఉందని తెలిపారు. ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన "ఇమాజిన్ రూమ్స్" తరహాలో రూపొందించిన ఈ మ్యూజియం, కళ్లకు కనువిందు చేసే లైటింగ్, అద్దాల ప్రతిబింబాలతో అద్భుత అనుభూతిని కలిగిస్తోందనీ తెలిపారు. మ్యూజియంలో మిర్రర్ రూమ్స్, స్పేస్ గెలాక్సీ థీమ్, ఫ్లవర్ గార్డెన్ థీమ్, డ్రీమ్ స్కేప్, మెజికల్ ఫారెస్ట్ లాంటి ప్రత్యేక కాన్సెప్ట్‌లతో ఏర్పటు చేసిన గదుల్లో సంచరిస్తే వింత అనుభూతి లభిస్తుందని చెప్పారు. ఫోటోషూట్లకు, రీల్స్ తీయడానికి ఇది సరిగ్గా సరిపోయే ప్రదేశమని చెప్పారు. సెల్ఫీలకు, వీడియోలకు అనువైన ప్రాంతంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్ , ఈ ఈ దుర్గా ప్రసాద్, డి ఈ మూర్తి , మాయా వరల్డ్ నిర్వాహకులు కెప్టెన్.ఎన్ ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న బహిరంగ వేలం



**విశాఖపట్నం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నాలుగో జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, జీవీఎంసీ మెయిన్ ఆఫీ కాంటీన్ నకు ఈ నెల 7న ఉదయం 11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ జంక్షన్ వద్ద వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ దుకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము, టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ వాణిజ్య సముదాయము, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయము, జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కాంటీన్, రెల్లి వీధిలోని అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

## ఈపీడీసీఎల్ లో వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతమ్మధారలోని కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్లు డి చంద్రం, టి వనజ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె వి రామకృష్ణ ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్లు డి సుమన్ కళ్యాణి, బి అశోక్ కుమార్, ఎల్ మహేంద్రనాథ్, ఎల్ దైవప్రసాద్, ఎస్ విజయ్ ప్రతాప్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# గీతంలో డాక్టర్ రెడ్డీస్‌ల్యాబ్ ప్రాయోజిత బిఎస్సీకోర్సు



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ప్రముఖ ఔషధ పరిశ్రమ డాక్టర్ రెడ్డీస్‌ల్యాబ్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనిక శాస్త్ర విభాగంతో కలిసి ప్రారిశ్రామిక అవసరాలను అనుగుణంగా నిర్వహిస్తున్న బిఎస్సీ కెమిస్ట్రీ డిగ్రీ కోర్సుల తరగతులు శుక్రవారం న ప్రారంభం అయ్యాయి. విద్యార్ధుల ఎంపికతో పాటు వారి చదువుకు అయ్యే వ్యయాన్ని సహితం డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ పూర్తిగా భరించడం అభినందనీయమని తరగతుల ప్రారంభ సందర్భంగా స్కూల్ ఆఫ్ సైన్స్ కెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్‌విఎస్ వేణుగోపాల్ పేర్కొన్నారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా రసాయన శాస్త్రంలో పిజి కోర్సు సహితం ప్రారంభించడానికి తాము సిద్దంగా ఉన్నామని ఆయన వెల్లడిరచారు. గీతంలో శాస్త్ర పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అధునాతన ప్రయోగశాలలో విద్యార్ధులకు శిక్షణ ఇస్తామన్నారు. వివిధ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. బిఎస్సీ రసాయన శాస్త్ర కోర్సు విశేషాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ మానవ వనరుల విభాగం మేనేజర్ ఎమ్.లక్ష్మీదుర్గా, కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్.సురేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఎన్ ఎస్ ఎస్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నేడు సెనేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య పి. కింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు స్వాతంత్ర్యానంతరం కేంద్ర మంత్రిమండలిలో హెూంశాఖ మంత్రి గానూ, భారత దేశ మొదటి ఉప ప్రధాన మంత్రి గానూ బాధ్యతలను నిర్వహించారని గుర్తుచేశారు. భారత దేశం సమైక్యత కొరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. నేటి తరం యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిని ఆదర్శంగా తీసుకుని దేశ ఉన్నతికి పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య పి.కింగ్ రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కేంద్రం సంచాలకులు ఆచార్య డి. సింహాచలం మరియు డీన్లు ఆచార్య ఎస్. హరనాద్, ఆచార్య జి.నానాజీ రావు, ఆచార్య టి.వి. కృష్ణ, ఆచార్య వి.భాస్కర రెడ్డి, ఆచార్య వి.ధనరాజ్, ఆచార్య పాల్ డగ్లస్ మరియు పలువురు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 22 వినతులు

## - చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు



**విశాఖపట్నం, అక్టోబర్ 31, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 22 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 22 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 02, 3వ జోన్ కు 06, 5వ జోన్ కు 06, 6వ జోన్ కు 01, 8వ జోన్ కు 06 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# ఏపీ ఐఆర్ఐఏ రాష్ట్ర రేడియాలజీ సదస్సు

## - మొదటి రోజు కార్యక్రమం



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** గీతం మెడికల్ కాలేజీలో జరుగుతున్న ఏపీ ఐఆర్ఐఏ రాష్ట్ర రేడియాలజీ సదస్సు మొదటి రోజు ఫీటల్ రేడియాలజీపై ప్రత్యేక వర్క్‌షాప్‌తో విజయవంతంగా ప్రారంభమైంది. సుమారు వంద మంది రేడియాలజిస్టులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. బెంగళూరుకు చెందిన డా. కృష్ణ మూడు నెలల గర్భధారణ దశలో భ్రూణ వ్యాధులను ఎలా గుర్తించాలో ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. మహారాష్ట్రకు చెందిన డా. శిల్పా సతర్కర్ ఆరు నెలల గర్భిణీల స్కానింగ్ పద్ధతులను వివరించగా, తమిళనాడుకు చెందిన డా. భవాహరణ్ ఫీటల్ ప్రొసీజర్స్‌ను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. రాష్ట్రంలో తొలిసారిగా సిమ్యులేషన్ ఆధారిత సూదితో ఫీటల్ ఇంటర్వెన్షన్ శిక్షణ ఇవ్వడం ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వాస్తవ ఆపరేషన్ చేయకుండానే అల్ట్రాసౌండ్ మార్గదర్శకత్వంలో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం వైద్యులు ఎంతో ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని డా. వి. సురేష్ ( డాలఫిన్ డైగ్నోస్టిక్స్), అధ్యక్షులు మరియు నిర్వాహక కార్యదర్శి, ఏపీ ఐఆర్ఐఏ ఆధ్వర్యంలో, డా. ఉమమహేశ్వర రెడ్డి (సెక్రటరీ, ఏపీ ఐఆర్ఐఏ) సమన్వయంతో, విశాఖ రేడియాలజీ బృందం డా. బుజ్జిబాబు, ప్రొఫెసర్ ఉమమహేశ్వరరావు, డా. వర్మ (అపోలో ఆసుపత్రి) ల సహకారంతో నిర్వహించారు.

# టిపిఎస్ విజయ్ కుమార్ సేవలు ఎనలేనివి...

**-పదవి విరమణ టౌన్ ప్లానింగ్ కు తీరని లోటే..**

**-పదవి విరమణ సభలో పలువురు అభిప్రాయం...**



**విశాఖపట్నం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** టౌన్ ప్లానింగ్ విభాగంలో గాడి విజయ్ కుమార్ అంటే తెలియని వారే ఉండరు. జీవీఎంసీలో టీపిఎస్ గా వివిధ జోన్లలో పనిచేస్తూ సమర్థవంతమైన విధులు నిర్వహించి టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎనలేని సేవలు చేసిన విజయ్ కుమార్ పదవి విరమణ సందర్భంగా శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆ విభాగం చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగింది. 1987 లో అప్పటి వియంసి గా ఉన్న విశాఖపట్నంలో ట్రేసర్ గా విధుల్లో చేరిన విజయ్ కుమార్ అంచంచలుగా పదోన్నతులు పొందుతూ ప్రస్తుతం టిపిఎస్ గా పదవి విరమణ చేశారు. సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, పిఠాపురం, కాకినాడ, శ్రీకాకుళం వంటి కార్పొరేషన్ ల్లో పనిచేశారు. విశాఖపట్నం మర్రిపాలెం రైల్వే క్వాటర్స్ లో జన్మించిన విజయ్ కుమార్ తల్లి ఉపాధ్యాయులు, తండ్రి రైల్వే ఉద్యోగి కావడంతో విశాఖలోనే తన బాల్యం, చదువు అంతా సాగింది. విజయ్ కుమార్ భార్య శేషారత్నం, ఆయన కుమార్తెలు భాను శ్రీ, దివ్యశ్రీ తో పాటు కుటుంబ సభ్యులు అంతా ఈ పదవి విరమణ వీడ్కోల సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిసిపి ప్రభాకర్ మాట్లాడుతూ విజయ్ కుమార్ ఏ జోన్ లో పనిచేసిన సమర్థవంతంగా పై అధికారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనిచేసేవారని, ఆయన పదవి విరమణ తో ఆ జోన్ లో విజయకుమార లేని లోటు తీవ్రంగా కనిపిస్తుందన్నారు. ప్రజా సంబంధాలు బాగా కలిగి ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించడంలో విజయ్ కుమార్ సమర్థవంతుడని కొనియాడారు. సిటీ ప్లానర్ వి మీనాకుమారి మాట్లాడుతూ విజయ్ కుమార్ అంకితభావంతో క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ విధులు సమర్థవంతంగా నిర్వహించారని, రోడ్లు విస్తరణలో తో పాటు ఎలాంటి ఆక్రమణలు తొలగింపు లు జరిగిన విజయ్ కుమార్ అందర్నీ ఒప్పించి సమర్థవంతంగా నిర్వహించేవారని తెలియజేశారు. టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, డిసిపి కె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజయ్ కుమార్ తాను కలిసి పని చేసామని , ఉత్తరాంధ్ర మున్సిపాలిటీల్లో పనిచేసిన ఆయన సమర్థతపై అనేకమంది ప్రజాప్రతినిధులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని తెలియజేశారు. ఎలాంటి చార్జిమెమోలు, మచ్చలు లేకుండా సమర్థవంతంగా పదవీ విరమణ వరకు పనిచేయడం అభినందనీయమని కొనియాడారు. మరో డిసిపి రామ్మోహన్ రావు మాట్లాడుతూ విజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో ప్లాన్ల మంజూరు లో మంచి పరిజ్ఞానంతో దస్త్రాలు రాసేవారని , ఎలాంటి సమస్యనైనా తన చాకచక్యంతో పరిష్కరించడంలో విజయ్ కుమార్ కు ఎవరు సరిలేరని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా అందరూ విజయ్ కుమార్ ను ఘనంగా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివంగత మాజీ మంత్రి సుంకరి ఆళ్వార్ దాస్ 95 జన్మదిన వేడుకలు



**మధురవాడ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** దివంగత మాజీ మంత్రి సుంకరి ఆళ్వార్ దాస్ 95 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏ ఈ సి క్యాంపస్ మధురవాడ ఇందిరా విహార ఆడిటోరియంలో శుక్రవారం ఈ వేడుకలు నిర్వహించారు. శ్రీనివాస ఇన్స్టిట్యూట్ అఫ్ మానేజ్మెంట్ స్టడీస్, సెంటర్ ఫర్ మానేజ్మెంట్ బిజినెస్ స్కూల్ మరియు న్యాయ విద్య పరిషద్ లా కళాశాల విద్యార్థులు, అధ్యాపకలు, అధ్యాపకేతరులు పాల్గొని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రీడ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ సుంకరి రవీంద్ర, ఆళ్వార్ దాస్, విద్య సంస్థలను స్థాపించి విశాఖపట్నంలో విద్య అందరికి అందుబాటులో ఉండాలి అని మంచి నిర్ణయంతో నిర్వహించడం జరిగింది. అనేక మంది ఈ విద్య సంస్థలలో చదివి మంచి, మంచి ఉద్యోగాలలో ఉన్నారు అని అన్నారు. ఈ జన్మదిన వేడుక కార్యక్రమంలో సిమ్స్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ సాయి ప్రశాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ యూ లారెన్స్. సీఎంటి బిజినెస్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ అర్చన మరియు లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అలక్ చంద్రుడు, విద్యార్థులు, టీచర్లు, ఆఫీస్ స్టాఫ్ మొదలైన వారు అందరు ఆళ్వార్ దాస్ ని కొనియాడారు.

## సందీప్ భార్యపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**– నార్త్ ఏసీపీ అప్పలరాజుకి వినతిపత్రం అందచేసిన భీమిలి నియోజకవర్గం జనసేన నేతలు**



**మధురవాడ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి డాక్టర్ సందీప్ భార్య మద్యం సేవించి పోలీసులపై చిందులు అని సోషల్ మీడియాలో గురువారం తప్పుడు ప్రచారం చేసారని జనసైనికులు పిర్యాదు చేసారు. మూడేళ్ల క్రితం ఆర్కే బీచ్ వద్ద మద్యం మత్తులో హల్ చల్ చేసిన యువతి వీడియో ని మార్ఫింగ్ చేసి సందీప్ పంచకర్ల భార్య అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని నార్త్ ఏసీపీ అప్పలరాజు కి పిర్యాదు అందచేశారు. అనంతరం వైస్సార్సీపీ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని ఓర్వలేక ఏదొక విధంగా కూటమి ప్రభుత్వం మీద కూటమి ప్రభుత్వ నేతల మీద బురద చల్లాలని అన్ని తప్పుడు ప్రచారాలు చేసిన్నారని అన్నారు. ముఖ్యంగా జనసేన పార్టీ ఆవిర్భావం నుండి జనసేన అధినేత మరియు ఏపీ డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ ఆశయాలే ధ్యేయంగా ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని కూటమి ప్రభుత్వం విజయంలో కీలక పాత్ర వహించిన డాక్టర్ సందీప్ పంచకర్ల కు ఏదొక విధంగా చెడ్డ పేరు తేవాలని ఇలా ఆయన భార్యపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మచ్చలేని నాయకునిగా ఉన్న డాక్టర్ సందీప్ కుటుంబం పై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు త్యైరీకోవాలని ఈ సందర్బంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి మార్కెట్ యార్డ్ చైర్మన్ రామస్వామి నాయుడు, భీమిలి మండల అధ్యక్షులు నక్కా శ్రీధర్, ఐదో వార్డ్ అధ్యక్షులు దేవర శివ, ఆరవ వార్డ్ అధ్యక్షులు సంతోష్ నాయుడు, ఏడవ వార్డ్ అధ్యక్షులు రెండో వార్డ్ శంకర్ రెడ్డి, నాలుగో వార్డ్ గారికి అప్పారావు, నాగోతి నరసింహ నాయుడు, పోతిన తిరుమల రావు, జనసేన వీర మహిళలు, అనురాధ, సన్నాయమ్మ, ప్రమీల తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రేమానందరావు కు ఘనంగా సన్మానం



**ఆనందపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా ఆనందపురం మండలం, ఆనందపురం జెడ్పీ హై స్కూల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు డా కూర్మాన ప్రేమానందరావు ను పలువురు ఉపాధ్యాయులు శుక్ర వారం ఘనంగా సన్మానించారు.ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా హెచ్ ఎం, కె కామేశ్వర రావు ఆధ్వర్యంలో హై స్కూల్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో పూర్వ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృత్తి పట్ల నిబద్ధత తో పని చేసిన ప్రేమానంద రావు విద్యార్థులు, తల్లి దండ్రుల ఆదరాభిమానాలు చూర గొన్నట్లు కొనియాడారు . తోటి ఉపాధ్యాయులతో స్నేహపూర్వకంగా ను, కష్ట సుఖాల్లో పాలుపంచుకునే వారన్నారు.ఎ పి టి ఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు బి వెంకట పతిరాజు మాట్లాడుతూ విద్యాశాఖలో తొలి నాళ్లలో ఎం ఆర్ పి ల పాత్ర క్రియాశీలకంగా ఉండేదని గుర్తు చేస్తూ, ఎం ఆర్ పి గా పని చేసిన ప్రేమానందరావు తన బాధ్యతను అత్యంత త్రికరణ శుద్ధి తో నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రా యూనివర్సిటీ వివిధ విభాగంలో సమగ్రతా ప్రతిజ్ఞ



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంగ్లిష్ విభాగం లో విజిలెన్స్ ఏవేర్నెస్ వీక్ లో భాగంగా ఇంటెగ్రిటీ ప్లెడ్జ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగపు అధిపతి బ్రాండింగ్ అండ్ మీడియా అసోసియేట్ డీన్ ఆచార్య సాల్మన్ బెన్నీ సందర్భంగా విభాగపు ఆచార్యుల చేత విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. పౌరులు ప్రభుత్వ ఉద్యోగులు సమగ్రత, నిజాయితీ పారదర్శకతను పాటించడానికి ప్రతీకగా ఈ కార్యక్రమం నిలుస్తుందని ఆచార్య సాల్మన్ బెన్నీ అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగపు ఆచార్యులు, ఉద్యోగులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా, జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విభాగం యొక్క విద్యార్థులు, పరిశోధనా పండితులు, బోధనేతర సిబ్బంది. అధ్యాపక సభ్యులు ఈరోజు సమగ్రతా ప్రతిజ్ఞను స్వీకరించారు, పారదర్శకత, నైతిక ప్రవర్తనకు వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. సీనియర్ ప్రొఫెసర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ప్రొఫెసర్ చల్లా రామకృష్ణ వారందరి తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా, భారతదేశ సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన అమూల్యమైన కృషిని ప్రొఫెసర్ రామకృష్ణ గుర్తుచేసుకున్నారు. వ్యక్తిగత వృత్తిపరమైన రంగాలలో సమగ్రతను కాపాడుకోవాలని ప్రతి ఒక్కరినీ కోరారు.విభాగాధిపతి ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.ఎం. వినయకుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. విజయలక్ష్మి అతిథి అధ్యాపక డాక్టర్ జి.కె.డి. ప్రసాదరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ ఇతివృత్తానికి అనుగుణంగా, సమగ్రత మరియు పారదర్శకత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహనను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యం. అవినీతి రహిత విధానంతో దేశ అభివృద్ధి సాధ్యం. అవినీతిరహిత సమాజ నిర్మాణంతో దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా విభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు అన్నారు. శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థులతో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా అవినీతికి దూరంగా ఉంటామని దేశ ప్రగతిలో భాగమవుతామని, అభివృద్ధి చెందిన భారతావని నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆచార్య టి. షారోన్ రాజు మాట్లాడుతూ పౌరులంతా దేశభక్తితో ఉండాలని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఆరోగ్యవంతమైన మానవ వనరులతో దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. నైతిక విలువలు, ఉన్నతమైన మేధో సంపత్తితో యువత తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని చెప్పారు. తద్వారా దేశంలో నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక ప్రగతిలో యువత ముఖ్య భూమిక పోషించాలని చెప్పారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగడం వలన దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. యువత దేశం ప్రథమం అనే నినాదంతో ముందుకు సాగాలని అన్నారు.విభాగాచార్యులు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ఆలీ, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ సాల్మన్ రాజు, డాక్టర్ రాము, డాక్టర్ మూర్తి పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏ యూ ఎడ్యుకేషన్, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు




**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 31 మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యావిభాగం నందు శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగపు అధిపతి ఆచార్య టి.షారన్ రాజు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ మన దేశానికీ చేసిన సేవలను గుర్తుచేశారు. నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి అడుగుజాడలలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగపు ఆచార్యులు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ఆలీ, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ సాల్మన్ రాజు, డాక్టర్ రాము, డాక్టర్ మూర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందుతున్న రంగంలో అవకాశాలు



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** అభివృద్ధి చెందుతున్న క్వాంటం కంప్యూటింగ్ రంగంలో విస్తృత అవకాశాలు లభిస్తాయని వీటిని అందిపుచ్చుకునే దిశగా రాష్ట్ర యువత ముందుకు సాగాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి. కింగ్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మ్యాథమెటిక్స్ విభాగం ఆధ్వర్యంలో క్వాంటం కంప్యూటింగ్ పై నిర్వహిస్తున్న ఐదు రోజుల వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో శుక్రవారం రెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెక్టర్ ఆచార్య పి.కింగ్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుంచి బీటెక్ క్వాంటం కంప్యూటింగ్ కోర్సును కూడా ప్రారంభించడం జరిగిందని చెప్పారు. భవిష్యత్తులో అవసరమైన వేగవంతమైన ఫలితాలను అందించడానికి క్వాంటం కంప్యూటింగ్ ఉపయుక్తంగా నిలుస్తుంది అన్నారు. ఇటువంటి వర్తమాన అంశంపై వర్క్ షాప్ నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. వర్క్ షాప్ కన్వీనర్ ఆచార్య పి. అనురాధ కామేశ్వరి మాట్లాడుతూ రూసా సహకారంతో ఈ రంగంలో విస్తృత అవగాహన కల్పిస్తూ నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఐదు రోజులపాటు వర్క్ షాప్ ఏర్పాటు చేశామని చెప్పారు. క్విన్‌ఫోసిస్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ మహేష్ రావు వల్లూరి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, వర్క్ షాప్ సహ కన్వీనర్లు ఆచార్య పి.డి.ఎన్ శ్రీనివాసు, ఆచార్య జి.నానాజీరావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా అతిథులను సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.

## మొంథా తుఫాన్ బాధితులుకు నిత్యవసర సరుకులు పంపిణీ



**పాచిపెంట, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావానికి దెబ్బతిన్న బాధితులకు స్థానిక తాసిల్దార్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. శుక్రవారం తాసిల్దార్ డి రవి విలేకరులతో మాట్లాడుతూ మట్టి ఇల్ల గోడలు దెబ్బతిన్న బాధితులను, అలగే ముంపు కు గురయ్యే కేసలి, పాంచాలి గ్రామాల్లో ఎంపిక చేసామని తెలియజేశారు. పాంచాలి గ్రామంలో ఎనిమిది మంది నిరాశ్రయులకు స్కూల్లో ఆశ్రయించి గత మూడు రోజులు వారికి వసతి సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే కేసలి గ్రామంలో 9 మందికి ఎంపిక చేసి మొత్తంగా 17 మందిలో ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున అలాగే నెలకు సరిపడ నిత్యవసర సరుకులు 25 కిలోల బియ్యము,కిలో కందిపప్పు,కిలో మంచి నూనె, కిలో ఉల్లిపాయలు,కిలో పంచదార,కిలో బంగాళా దుంపలు పంపిణీ చేసామన్నారు. పై సరుకులని అమరావతి సివిల్ సప్లై డైరెక్టర్ అనుమతి మేరకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున 17 మందికి 17 వేల రూపాయలు పంపిణీ చేశామని తాసిల్దారు రవి విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటి, ఆర్ఎస్ డిటి, ఆర్ ఐ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గిరిజన భాషలు సంరక్షణ వర్క్ షాప్ కార్యక్రమం

### - పాల్గొన్న భార్గవి, ఐఏఎస్, సంచాలకులు




**మధురవాడ, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** ఋషికొండ గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ మిషన్, గిరిజన సంక్షేమశాఖ విశాఖపట్నం, ఆధ్వర్యంలో గిరిజన భాషలు సంరక్షణ వర్క్ షాప్ కార్యక్రమం గత పదిరోజులు గా నిర్వహిస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధ్యక్షతన 6 గిరిజన భాషలైన (ఆదివాసి ఒరియ, కొండ, కోయ, కువి, సవర, సుగాలి) చిత్ర పదకోశాలు అభివృద్ధి వర్క్ షాప్ రెండు అంచెలలో నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎస్ భార్గవి, ఐఏఎస్, సంచాలకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఎస్. భార్గవి, ఐఏఎస్, సంచాలకులు మాట్లాడుతూ గిరిజన భాషలు సంరక్షన కార్యక్రమం నిరంతరంగా జరుగుతుంది. అంతరించిపోతున్న ఈ గిరిజన భాషల అభివృద్ధి, భాషలు పరిరక్షించడానికి అవసరమైన అన్ని కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిరంతరాయంగా గిరిజన సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు భారత ప్రభుత్వం సహకారంతో కొనసాగిస్తుంది. మరియు గిరిజన కట్టుబాట్లు, సంస్కృతి సాంప్రదాయాలు భాషతో ముడిపడి ఉన్నాయి ఈ ఆదిమ భాషలను పరిరక్షించడం ప్రథమ కర్తవ్యంగా పని చేయాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న 6 గిరిజన భాషల విషయ నిపుణులు అలాగే సబ్జెక్ట్ ఎక్స్ పెర్ట్ లను అభినందించారు. అలాగే ఇదే కార్యక్రమంలో డా. మందా రాణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలో మినిట్ టూ మినిట్ సలహాలు ఇచ్చి నడిపించిన సంచాలకులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యాలలో భాగం వహించిన భాషాశాస్త్రవేత్త దూపుకుంట్ల రమేష్ భూషణ్, మైసూరు వారు, గిరిజన భాషాలలో రూపొందించవలసిన భవిష్యత్ ప్రణాళికను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మృత్యుంజయరావు, డా. నాగరాజు చిక్కాల, టి.సి.ఆర్. టి.యం. సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణి



**విశాఖపట్నం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** పెందుర్తి తుఫాన్ ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలం జీవీఎంసీ 96 వ వార్డు పెందుర్తి మహిళా ప్రగతి కేంద్రం సమావేశ మందిరంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ ఆయిల్ సీడ్స్ చైర్మన్ గండి బాబ్జి లతో కలిసి బాధితులకు నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంత ప్రజలకు ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులు అందించడం జరిగిందని తెలిపారు. పెందుర్తి నియోజవర్గం జీవీఎంసీ 96 వ వార్డు ఏకలవ్య కాలనీ తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు అత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం మరియు తక్షణ ఆర్థిక సహాయం కింద ఒక మనిషికి ?1000 గరిష్టంగా కుటుంబానికి మూడు వేల రూపాయల నగదును పంపిణీ చేసామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకట అప్పారావు, జీవీఎంసీ 8వ జోనల్ కమిషనర్ శంకరరావు, అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు ,జీవీఎంసీ వార్డు కార్పొరేటర్లు రాపర్తి కన్నా , బల్ల శ్రీనివాసరావు , సేనాపతి శంకర్రావు,ముమ్మన దేవుడు , నియోజవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ గొర్లె రాము నాయుడు ,పెందుర్తి పిఏసిఎస్ చైర్మన్ ఐతి సింహాచలం, ఏపీ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మడక పార్వతి , ఏఎంసి వైస్ చైర్మన్ గోరపల్లి సోము నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ ఆర్ఎస్ నాయుడు, ఉరిటి గోవింద్, సంతోష్, ముమ్మన సతీష్, గొంతిన హైమవతి, ఎంపీటీసీ గొల్లవిల్లి రమణ, మండల పార్టీ అధ్యక్షులు కొరపోలు రాము నాయుడు, వార్డు అధ్యక్షులు డిబిఎల్ నాయుడు, కంచిపాటి మధు, పిన్నింటి పార్వతి మొదలగు పెందుర్తి మండలం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టెట్ నుంచి మినహాయింపును ఇవ్వాలి



**పార్వతీపురం, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** రెగ్యులర్ ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి విద్యాహక్కు చట్టంలో సవరణలు తీసుకువచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కోరాలని అదేవిధంగా సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ వేయాలని కోరుతూ ఫ్యాప్టో పార్వతీపురం మన్యం జిల్లా తరపున జిల్లా విద్యాశాఖ అధికారి కి రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది .ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ పి కూర్మినాయుడు, ఫ్యాప్టో జిల్లా కో చైర్మన్ మరియు స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు యు. గోవింద నాయుడు , యు టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె భాస్కరరావు, , జిల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్ బి నర్సింగరావు యు.టిఎఫ్ జిల్లా కార్యదర్శి కే. మురళి తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు



**గరుగుబిల్లి, అక్టోబర్ 31, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివ్వాల మన్మధరావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబి రాలను నిర్వహించారు.ఈసంద ర్భంగా మండల పరిధిలోని కొంకడి వరం, సీతారాంపురం, ఉల్లిభద్ర తదితర గ్రామాల్లో పశువైద్య శిబి రాలను నిర్వహించడం జరిగిందని ఉల్లిభద్ర పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ తెలిపా రు. పశువైద్య శిబిరాలలో పశువు లకు నట్టల నివారణ మందులను వేయడం జరిగిందని పేర్కొన్నారు. గొర్రెలు మరియు మేకలకు టీకాలను వేశామని పేర్కొన్నారు.ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మెంతా తుఫాన్ కారణంగా వర్షాలు కురిసిన నేపథ్యంలో పశువైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలియ జేశామన్నారు.పశువులకు ఎటు వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ముందు జాగ్రత్త చర్యగా వైద్య శిబిరాలను నిర్వహించి తని ఖీలు నిర్వహించడం జరుగుతుంద న్నారు.పశువులకు వ్యాధులు సోకిన ట్లయితే తక్షణమే పశు వైద్య సిబ్బం దికి సమాచారాన్ని అందజేయాలని పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ వెల్లడించారు.